ANDHRA BHOOMI Regd. No. H/SD-6.
SECUNDERABAD. ANDHRA PRADESH

Grams "BHOOMI"
Phone: Editorial—72427
Office: Three Lines—72126

ఉదయం *

Largest Circulated Telugu Daily Published from the Capital

కోట్లాది ప్రజలు విశ్వసించే
అపికల్ ప్యాలెస్
పక్రమమైనదృష్టికై మీకు సేవచేసే ప్యాలెస్
* అత్యంత ఆధునాతన కాంటాక్టు లెన్సుల సెంటర్
* వ్యక్తిగత శ్రద్ధ
* మీవేలికై క్వాలిటీ కంట్రోల్ డిపార్టుమెంట్
* కంటిసమస్యలకై ఉచిత నేత్ర పరీక్ష
* ఆధునాతన ఫ్రేమ్‌లు మరియు గెర్ గ్లాసులు
ఫోన్ నెం: 42508 గ్రామ్స్:"OPTICIANS"
ఆబిడ్‌రోడ్, హైదరాబాద్ ఆం.ప్ర.
(KHAN & SANS)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

113701



సంపుటి: 16 సంచిక 222 * సికిందరాబాద్ 16-5-1976 ఆదివారం * 8 పేజీలు 25 పైసలు

భారత పాక్ ఒప్పందం పట్ల జపాన్-రష్యాల హర్షం

న్యూఢిల్లీ, మే 15 (సమాచార్)

రెండు సంబంధాల పునరుద్ధరణకై భారతపాకిస్తాను చర్చలు జరుపుకున్న ఒప్పందం పట్ల సోవియట్ రష్యా, జపాన్‌దేశాలు హర్షం ప్రకటించాయి.

ఇరుగుపొరుగు సంబంధాలు స్నేహపూర్వకాల విషయంలో ఒక నూతన దశకు ఈ ఒప్పందం నాంది పలికిందని సోవియట్ రష్యా వ్యాఖ్యానించగా మొత్తం ఆసియాఖండంలో శాంతి సుస్థిరతకు దక్షిణాసియా దేశాలమధ్య ఉద్రిక్తతల నివారించుటకు ఈ ఒప్పందం దోహదం చేస్తుందని జపాన్ ప్రకటించింది.

భారత-పాకిస్తాన్ మధ్య సంబంధాలను మెరుగుపర్చడానికి గతంలో జరిగిన దౌత్యాన్ని తొలగించిన ఈ ఒప్పందం దక్షిణాసియా లో శాంతి ప్రజలు ఎంతో కాలంగా వీక్షిస్తున్నారని పేర్కొన్నారు. రంగాలలో రాజనయహకారాల మార్గానికి ఇప్పుడు కవాటాలు తెరచుకున్నాయని సోవియట్ అధికారి వార్తా సంస్థ టాస్ ప్రకటించింది.

1972 జూలైలో సిమ్లా ఒప్పందంలో ప్రారంభమైన సామరస్య సాధన పరిణామ క్రమం ఈ ఒప్పందంలో నూతన దశలోకి అడిగిడినది, ఈ రెండు దేశాలు కూడా ఇంతవరకు మూడవ దేశం ద్వారా సంప్రదింపులు సాగిస్తూ ఏకాభిప్రాయం గల అంశాలకోసం అన్వేషణ సాగిస్తూ వచ్చాయి. ఇప్పుడు ఇక ముఖాముఖిగా మాట్లాడుకునే అవకాశం ఈ దేశాలకు లభించింది.

చరిత్ర, భూగోళం, మానవవంశ సంబంధమైన ఉమ్మడి వారసత్వం ఈ రెండు దేశాలమధ్య సంబంధాలు దృఢతరం కావడానికి తోడ్పడినాయి. ఈ రెండు దేశాల ఆర్థికవ్యవస్థలు కూడా ఒకదాని లోటు మరొకటి పూరించగల విధంగా పరస్పర ఆధారిత మధ్యేమార్గంగా ఉన్నదన్న విషయం ఉభయదేశాల ఆర్థిక శాస్త్రవేత్తలు అంగీకరించిన విషయమే. ముడిసామగ్రి విషయంలోగానీ, తయారయిన వస్తువుల విషయంలోగానీ ఎగుమతుల విషయంలోగానీ ఉభయదేశాలు తమ వనరులను ఇచ్చి పుచ్చుకునే పద్ధతిలో ఉభయులకు లాభకరంగా వినియోగించుకోవడానికి అవకాశం ఉన్నది. ఈ పరిస్థితులలో ఆర్థిక సంబంధాలు పెరుగుతూ ఉభయదేశాలు ఆర్థికాభివృద్ధికి శీఘ్రతరంగా నాడించుకోవడానికి అవకాశం కలుగుతుంది.

ఆంధ్రా సర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ పి.యస్. రాఘవాచారి (ఎడమ) దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ కె. యస్. రాజన్‌కు రైలింజన్ల ప్రత్యేక తపాలాబిళ్లల అల్బం అందిస్తున్న దృశ్యం.

నోట్‌బుక్కుల ధర తగ్గిస్తూ ప్రభుత్వచర్య

హైదరాబాద్, మే 15

కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఎక్సర్‌సైజు నోట్ బుక్కుల ధరను ఈ క్రిందివిధంగా తగ్గించినది.

48 పేజీల ఎక్సర్‌సైజ్ బుక్. 25 పైసలు. 80 పేజీల నోట్ బుక్. 40 పైసలు. 96 పేజీల అట్టలేని నోట్‌బుక్. 50 పైసలు. అట్టతో కూడిన 96 పేజీల నోట్ బుక్- 60 పైసలు. 120 పేజీల నోట్ బుక్. 60 పైసలు. అట్టతో కూడిన 144 పేజీల ఎక్సర్‌సైజ్ బుక్- 80 పైసలు, 192 పేజీల బుక్- 1 రూపాయి. 240 పేజీల బుక్- 1.30 పైసలు. 72 పేజీల కాలేజ్ ఎక్సర్‌సైజుబుక్-75 పైసలు. 80 పేజీల కాలేజీబుక్-85 పైసలు. 56పేజీల ప్రాక్టికల్‌బుక్-65 పైసలు. 80 పేజీల ప్రాక్టికల్ బుక్- 1.30 పైసలు. 116 పేజీల ప్రాక్టికల్‌బుక్- 1.50 పైసలు.

విద్యా సంస్థల నుండి నేరుగా వచ్చే ఆర్డర్లను పురస్కరించుకొని ఎక్సర్‌సైజు నోటుబుక్కుల ధరలో పదిశాతం రిబేటు ఇవ్వాలని నోట్ బుక్‌ల ఉత్పత్తి దారులను ప్రభుత్వం ఆదేశించినది. నోట్ బుక్కుల విల్పం గురించి జిల్లా విద్యాశాఖాధికారులకు తెలియపరచి వచ్చే నెల 30వ తేదీలోగా వాటిని వసూలు చేయడం కూడా ప్రభుత్వం ఆదేశించినది. నోట్ బుక్కుపై తగ్గించిన ధరను వసూలు చేయాలని ప్రభుత్వం సూచించినది.

ఆదివాసుల సంక్షేమానికి ఆర్థికపథకంలో ప్రాముఖ్యం

ఖాందేబారా సభలో ప్రధాని ప్రకటన

ఖాందేబారా, (మహారాష్ట్ర) మే 15 (సమాచార్)

నూతన ఆర్థిక కార్యక్రమంలో ఆదివాసుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాముఖ్యం ఇస్తున్నట్లు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడిక్కడ చెప్పారు.

ఆదివాసుల పరిసరాలవద్ద తమ బాలాంధోళన చెందుతున్నానని, ఆదివాసుల స్థితి గతులను మెరుగు పరచడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటున్నదనీ ఆమె చెప్పారు.

మహారాష్ట్రంలోని జలగావ్, నాసిక్, ధులే జిల్లాలు, గుజరాత్‌కుచెందిన మరికొన్ని పరిసర ప్రాంతాలనుండి వచ్చిన సుమారు మూడులక్షలమంది ఆదివాసులు ప్రధాని ప్రవంగాన్ని విన్నారు. వారిలో కొందరు గుర్రంపైన కొందరు చెట్లపైన ఎక్కి కూర్చొని ప్రధాని ప్రవంగాన్ని విన్నారు.

ఆదివాసులు అనుభవిస్తున్న పేదరికాన్ని, బానిసత్వాన్ని గురించి ఇన్నిమిర్రంగా తనకు తెలియదనీ, ప్రణాళికా సంఘ ఇతర అధికారులు ఆదివాసులకై ఉద్దేశించిన నిధులు సద్వినియోగపరచేలా చూస్తారనీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఈ సభలో చెప్పారు.

ఒక సంవత్సరం క్రితం రాజస్థాన్‌లో మహాసభ జరిగినప్పుడు ఈ సమస్యలు తమ దృష్టికి వచ్చాయనీ, అప్పటినుండి ఆదివాసుల సమస్యల పరిష్కారానికై తగు ప్రయత్నం చేస్తున్నానని ఆమె అన్నారు.

కొద్దికాలం క్రితం ఈ విషయాన్ని గురించి ముఖ్యమంత్రికి లేఖ వ్రాశారనీ, ముఖ్యమంత్రి ఈ విషయంలో తగుచర్యలు తీసుకుంటున్నారని నిశ్చయ నిస్తున్నానని ఆమె అన్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేటి ఉదయం మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్.బి. చవాన్ మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ పి. సి. సావంత్, సహాయమంత్రి శ్రీ ఆర్.పి. పాటిల్‌లతోబాటు ఇక్కడికి వచ్చారు.

ఇక్కడికి 20 కిలోమీటర్ల దూరంలోని ఔరంగ్ ఎయిర్ స్ట్రిప్ వద్ద విమానంలో దిగగా ముఖ్యమంత్రి శ్రీ ఎస్.బి. చవాన్ ప్రభృతులు ప్రధానికి స్వాగతంచెప్పారు.

పేదల సంక్షేమానికి ఉద్దేశించిన కార్యక్రమాలన్నింటినీ పూర్తిగా అమలు పరచగలమని ఇందుకు ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉన్నదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ వెల్లడించారు.

ఈ సంక్షేమ కార్యక్రమాలన్నీ పూర్తవంగ అమలు జరిపి లక్షిత వర్గాలకు విడుదలవలసిన ఫలితాలు పూర్తిగా అందేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆమె అన్నారు.

బొంబాయి దాడిలో ఇద్దరికి గాయాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 15

గుంటూరు జిల్లా, గురజాల గ్రామంలో అరుగురు వ్యక్తులు ఇటీవల నాటు బాంబులు వేసినందువల్ల ఇద్దరికి గాయాలు తగిలాయి.

ఇంటి కప్పుపై దాగివున్న ఈ దుండగులు వెంకటేశ్వర్లు, వెంకటరామయ్య అనేవ్యక్తులపై నీటిని ప్రయోగించారు.

ముఠాతగాదాలే ఈదాడికి కారణమని నేడిక్కడ విడుదల చేసిన ఒక అధికార ప్రకటనలో తెలిపారు.

నగరంలో మరి 35 పోస్టాఫీసులు త్వరలో ఏర్పాటు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మే 15

రైలింజన్లపై తపాలాబిళ్ల ముద్రించిన ప్రత్యేక తపాలా కవరును దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ కె. యస్. రాజన్‌కు నేడిక్కడ విడుదలచేశారు. ఈ సందర్భంగా రైలుభవనంలో జరిగిన సభకు ఆంధ్రా సర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ పి.యస్-పి.యస్ రాఘవాచారి అధ్యక్షత వహించారు.

వచ్చే నెల మొదటనాటికి 20 తపాలా కార్యాలయాలు రైలుమన్నట్లు తపాలా సర్కిల్ డైరెక్టర్ శ్రీ వి. సేషయ్య సభికులకు తెలియచేశారు. నేడిక్కడ ప్రస్తుతం ఇంటికీ ఇంటికీ పత్రాలు పంపిణీలో ప్రాంతాలలో నెలకొల్పబడినట్లు ఆయన చెప్పారు. 1977 నాటికి ఇంటనగరాలలో మరి 35 తపాలా కార్యాలయాలు స్థాపిస్తారని. దీనితో ఇంటనగరాలలో మొత్తం తపాలా కార్యాలయాల సంఖ్య రెండు వందలు అవుతుందనీ ఆయన చెప్పారు. మరి 13 తపాలా కార్యాలయాలలో త్వరలో తపాలా సర్వీసును ప్రారంభిస్తారని కూడ చెప్పారు.

ఇంతవరకూ భారత రైల్వేలకు సంబంధించి పలు రకాల తపాలా బిళ్లలు విడుదలయాయి తపాలా బిళ్లలను సేకరించే అభిరుచిగల శ్రీ పిస్తాంక్ తెలియచేశారు సభలో సీనియర్ రైలింజన్ డ్రైవర్ శ్రీ సి.హెచ్. శ్రీధరరావుకు తపాలాబిళ్లల అల్బమ్‌నుబహూకరించారు. దక్షిణమధ్యరైల్వే పౌరసంబంధాల ప్రధాన అధికారి శ్రీ ఎ. సుందరం వందన సమర్పణలో సభ ముగిసింది.

పరిశ్రమలలో కార్మిక భాగస్వామ్యానికి సూత్రాలు

చండీగఢ్, మే 15 (సమాచార్)

నిక్షేపమైయున్న ఉత్పాదకశక్తిని బహిర్గతం చేయడానికి పరిశ్రమలలో కార్మిక భాగస్వామ్య పథకం అత్యంతప్రధానమైన తర్వ అని కేంద్ర కార్మికమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి నేడిక్కడ ఒక చర్చా సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

శ్రమించి సంపదను ఉత్పత్తి చేస్తున్న కార్మికులకు తాము పనిచేస్తున్న కర్మాగారం లేక కంపెనీల వ్యవహారాల విషయంలో నియంత్రణాధికారం కలదనే భావమే కలుగడంలేదని ఆయనఅన్నారు.

తన శ్రమ ఫలితాన్నిగురించిన మంచి చెడులు ఆలోచించుకోకుండానే గానుగెద్దు మాదిరిగా కార్మికుడు తనపనిచేసుకొంటూ పోవలసి వస్తున్నదని శ్రీ రఘునాథరెడ్డి వివరించారు.

ఈనిటి ఉత్పత్తి లోపాలకు ఏకైక పరిష్కారం కార్మిక భాగస్వామ్యమని ఆయన వ్యక్తంచేశారు.

రెండు రోజులపాటు ఇక్కడ జరిగే చర్చాగోష్ఠికి దేశం మొత్తంనుండి రెండు వందలమంది ప్రతినిధులు హాజరైనారు.

వంజాబ్ కార్మికశాఖ, జాతీయ ఉత్పాదకమండలి కలిసి ఈ చర్చా గోష్ఠిని ఏర్పాటు చేశాయి.

పరిశ్రమలలో కార్మికుల భాగస్వామ్యాన్ని అమలులో పెట్టడానికి కేంద్ర కార్మికశాఖ ఇరవై సూత్రాల కార్యక్రమం క్రింద స్థూలమైన మార్గదర్శక సూత్రాలను రూపొందించింది.

మేనేజిమెంటు కార్మికులకు సంస్థ నిర్వహణకు సంబంధించిన అన్ని విషయాలు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ఉన్నట్లయితే కార్మిక భాగస్వామ్య పథకం విజయవంతం అవుతుందని ఆయన అన్నారు. ఉత్పత్తి తనదేనని అధారపడి ఉందని కార్మికులకు ఈపథకంవల్ల తెలుస్తుందనికూడా ఆయన అన్నారు.

140 పైగా పేటు సంస్థలు అనేక ప్రభుత్వ రంగసంస్థలు పథకాన్ని అమలు పరచినాయని ఆయన అన్నారు.

షామీర్‌పేట రోడ్డు బందు

హైదరాబాద్ మే 15 (సమాచార్)

హైదరాబాద్ కరీంనగర్ రోడ్డుపైగల షామీర్ పేట చెరువుకు మరమ్మతులు చేయవలసి ఉన్నందున ఈనెల 16 నుండి జూన్ 25 వరకూ ఆ రోడ్డును మూసివేయ బంజరుగుతుందని డిప్యూటీ ట్రాన్సుపోర్టు కమిషనర్ తెలియచేస్తున్నారు.

వాహనాల రాకపోకలకు ఈ దిగువ ఏర్పాట్లు చేశారు.

సిద్ధిపేట కరీంనగర్ వైపునుండి షామీర్ పేట చెరువు రోడ్డుమీదుగా హైదరాబాద్ వచ్చే వాహనాలు మేడ్చల్ రోడ్డుమీదుగా హైదరాబాద్ రావాలి.

హైదరాబాద్ నుండి షామీర్ పేట దాటిపోయే వాహనాలు సికింద్రాబాద్ సెంట్రెల్ టెలిగ్రాఫ్ ఆఫీస్ వద్ద నుండి మరలి మేడ్చల్ వద్దుండుదుగా పోవాలి.

నగరంలో రేపటినుండి మరికొన్ని బస్‌రూట్లలో మార్పులు

హైదరాబాదు, మే 15

జంటనగరాలలో బస్ సర్వీసులక్రమబద్ధం చేయడానికై ఆర్.టి.సి వారు మరికొన్ని చర్యలు గైకొంటున్నారు.

ఈనెల 17వ తేదీనుండి ఈ క్రింది రూట్లలో మార్పులు చేస్తున్నారు.

33వ నెంబర్ రూట్ సికిందరాబాద్ స్టేషన్ - పనజ్‌నగర్ స్టేషన్ 34వ నెంబర్ రూట్ (సికిందరాబాద్ స్టేషన్-వంజీపురెడ్డినగర్) 36వ నెంబర్ రూట్ (సికిందరాబాద్ స్టేషన్-ఎర్రమంజిల్)లో ప్రస్తుతం లొమ్మిడి బస్సులు నడుస్తున్నాయి. వీటిలో వాటుగురుబస్సులు ఇ. ఎస్. ఐ. ఆస్పత్రి - సికిందరాబాద్ స్టేషన్ మధ్య, మిగతా ఐదుబస్సులను సనత్‌నగర్-సికిందరాబాద్ స్టేషన్ మధ్య నడుపుతారు.

దీనివల్ల సికిందరాబాద్ స్టేషన్ — ఇ. ఎస్.ఐ. ఆస్పత్రి మధ్య ట్రిప్పుల సంఖ్య 14 కు పెరుగుతుంది. 18 నిముషాలలో బస్సులు గమ్యస్థానం చేరుకుంటాయి.

123 నెంబర్ రూట్‌లో కోఠి-అమీర్ పేట మధ్య ప్రతి 25 నిముషాలకు ఒకటివంతున మొత్తం 30 ట్రిప్పులు నడుపుతున్నారు. దీనివలనదులు 17వ తేదీ నుండి నాంపల్లి ఇ.ఎస్.ఐ. ఆస్పత్రి మధ్య 139 నెంబర్ బస్సు ప్రవేశపెడతారు. దీనివల్ల ట్రిప్‌ల సంఖ్య 140 కి పెరుగుతుంది. ప్రతి 5 నిముషాలకు బస్ దొరుకుతుంది.

అమీర్ పేట — నర్సాపూర్ రోడ్ మధ్య షటిల్ సర్వీసును ప్రారంభిస్తున్నారు. ప్రతి 45 నిముషాలకు ఒకటివంతున 20 ట్రిప్పులు నడుపుతారు.

అమీర్ పేట — యూసుఫ్‌గూడ మధ్య షటిల్ సర్వీస్‌ను నడుపుతారు. అమీర్ పేట-కూకట్‌పల్లి మధ్య కూడా షటిల్ సర్వీస్‌ను ప్రారంభిస్తారు.

అమీర్ పేట, పంజాగుట్ట, కైరతాబాద్ బజార్ మార్గ్ మీదుగా ప్రకాశ్‌నగర్ — నాంపల్లి మధ్య మూడు బస్సులను నడుపుతారు. ప్రతి అరగంటకు బస్సు దొరకుతుంది.

సికిందరాబాద్ — వారాసిగూడ మధ్య నడుస్తున్న బస్సును ఆర్. టి. సి. ఎక్స్ రోడ్ వరకు నడుపుతారు.

వాతావరణం

నగరంలోనేడు రికార్డయిన గరిష్ఠఉష్ణోగ్రత 40 డిగ్రీలు సెంటిగ్రేడ్. కనిష్ఠ ఉష్ణోగ్రత 27 డిగ్రీలు సెంటిగ్రేడ్. గాలిలో తేమ 55 శాతం.

వచ్చే 24 గంటలలో సాయంత్రంలోపల ఉరుములతో ఒకటి రెండు చోట్ల జల్లులు పడవచ్చు. వగటి ఉష్ణోగ్రతలో మార్పు ఉండదు.

సూర్యోదయం	5.44
సూర్యాస్తమయం	6.41

బ్రిటన్‌లోని భారతీయులపై ఒత్తిడి తెచ్చే ప్రసక్తి లేదు

లండన్‌వార్తలపై బ్రిటిష్ హైకమిషన్ ఖండన

న్యూఢిల్లీ మే 15 (సమాచార్)

బ్రిటిష్ జాతీయులుగా మారడమో లేక బ్రిటన్‌ను వీడిపోవడమో చేయవలసిందని బ్రిటన్‌లోని భారత జాతీయులపై ఒత్తిడి తీసుకువచ్చేఉద్దేశం బ్రిటన్ ప్రభుత్వానికి లేదని నేడిక్కడ బ్రిటన్ హైకమిషన్ ఒక వ్యాకటనలో వెల్లడించింది. బ్రిటిష్ ప్రభుత్వానికి ఇట్టి ఉద్దేశంగలదని ఇటీవల లండన్‌నుండి వెలువడిన వార్తలు నిరాధారమైనవని ఈ ప్రకటలో పేర్కొన్నారు.

ఈవిధమైన ఒత్తిడి తీసుకుంటున్నా బ్రిటన్ హోంశాఖ అక్కడగల భారతీయులకు బ్రాపినట్టువచ్చినవార్తలను ఇక్కడి బ్రిటిష్ హైకమిషన్ నేటి ప్రకటనలో ఖండించింది.

ఈ వార్తలు పూర్తిగా నిరాధారమైనవని, ఈ నెల 18వ తేదీన లండన్‌లోని భారత హైకమిషన్‌కు తెలియవరచినట్లు కూడా ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

22న గవర్నర్ బెంగుళూర్ పయనం

హైదరాబాద్, మే 15

రాష్ట్ర గవర్నర్ శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా ఈ నెల 22న ఇక్కడినుండి రైల్లో బెంగుళూర్ బయలుదేరి వెళ్తారు. 25వ తేదీన హైదరాబాద్‌కు తిరిగివస్తారు.

చంద్రజిత్ యాదవ్ రేపు నగరానికి రాక

హైదరాబాదు, మే 15

కేంద్ర ఉక్కు, గనులశాఖ మంత్రి శ్రీ చంద్రజిత్ యాదవ్ ఈనెల 17వ జగదల్‌పూర్ నుండి హైదరాబాద్‌కు విమానంలో వస్తారు. అదేరోజు ఢిల్లీకి బయలుదేరి వెళ్తారు. అయన ఇక్కడి లేక్‌వ్యూ గెస్ట్‌హౌస్‌లో బస చేస్తారు.

భారత దేశంలోనికి ప్రవేశించబోమని మౌలానాభాషానీ ప్రకటన

కాళి, మే 15 (సమాచార్)

ఇరక్కాల్ శాంతియాత్ర బంగ్లాదేశ్ పరిధిలోనికి ఆదుగుపెట్టబోమని బంగ్లాదేశ్ నాయకుడు మౌలానా అబ్దుల్ హమీద్‌ఖాన్ భాషానీ నేడిక్కడ విలేకరుల సమావేశంలో స్పష్టం చేశారు.

బాషానీతో పాటు పశ్చిమ బెంగాల్ రాష్ట్రపతిలో పిడుపులేశారు.

పరిక్కాల్ శాంతి యాత్రికులు అంతర్జాతీయ సరిహద్దును ఉల్లంఘించబోరని అయన స్పష్టంచేశారు.

న్యూఢిల్లీ: పరిక్కాల్‌పై పెకి ప్రశాంతి యాత్ర జరుపుతామని బాషానీ చేసిన ప్రకటనపట్ల భారత ప్రభుత్వం తెలిపిన అభ్యంతరాలకు బంగ్లాదేశ్ మంత్రి ఇప్పటికీ అధికారికంగా ఎట్టి సమాధానమూ చెప్పలేదు.

గత బుధవారంనాడు బంగ్లాదేశ్ హైకమిషనర్ శ్రీ వంచుగ్ రహ్మాన్‌ను పిలిపించి భారతప్రభుత్వం తమ తీవ్ర ఆందోళనను తెలియచేసింది.

ఢాకాలో భారత హైకమిషనరు శ్రీ సమర్‌సేన్ బాంగ్లాదేశ్‌కు వచ్చి వెంటనే తిరిగి ఢాకా చేరుకున్నారు. శ్రీ సేన్ దిల్లీలో విదేశాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్‌ను కలుసుకున్నారు.

పరిహద్దు భద్రతాదళాల డైరెక్టర్ జనరల్ శ్రీ అజిత్‌కుమార్ నేడు కలియాచాక్ పరిహద్దు స్థావరం వద్దకు విమానంలో వెళ్ళారు. భారత పరిహద్దులవరకు యాత్ర జరుపుతామని మౌలానా బాషానీ అతని అనుచరులు ప్రకటించిన ప్రకటన బంగ్లాదేశ్‌లోని, రాజ్‌షాహి జిల్లా కిషంగంజ్ అనుచోటకు సమీపంలో మన పరిహద్దులో కాలియాచాక్ స్థావరం ఉన్నది.

పశ్చిమ బెంగాల్ పరిహద్దు భద్రతా దళాల ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ సుజిత్ దార్ అయనతోబాటు ఉన్నారు.

బంగ్లాదేశ్ నాయకుడు మౌలానాబాషానీ చేసిన ప్రకటనపట్ల ప్రధాన పరిహద్దుల రక్షణకై గైకొనవలసిన చర్యల గురించి చర్చించడానికి పశ్చిమబెంగాల్ ప్రభుత్వ సచివాలయంలో నేడు ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రే గదిలో జరిగిన ఈ సమావేశానికి పరిహద్దు దళాల, రక్షణశాఖ అధికారులు హాజరైనారు. ఆదివారం ఉదయం ఈ అంశాలపై ఆయన విలేకరులతో మాట్లాడుతారు.

భాషానీ అస్వస్థత

రాజశాహి, మే 15 (ఇంటర్)

పరిక్కాల్ యాత్రకు నాయకత్వం వహించబోతున్న మౌలానా బాషానీకి పూర్తి విశ్రాంతి అవసరమని అయనకు ఇవాళ రాత్రి పరీక్షించిన డాక్టర్లు సూచించారు.

గుండెపోటు వచ్చినందువల్ల అయన నే 11 నాడు ఢాకా ఆస్పత్రిలో చికిత్స పొందారు.

బాంబేలో ప్రాణం ఉన్నంతవరకు యాత్రకు నాయకత్వం వహించి తీరుతానని 75 ఏళ్ళ మౌలానా ప్రకటించారు.

అశోక్ మెహతా విడుదల

న్యూఢిల్లీ, మే 15 (సమాచార్)

సంస్థా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అశోక్ మెహతాను బెంగుళూరు జైలు నుండి నెల ఉదయం విడుదలచేసినట్లుతెలిపింది.

దక్షిణాఫ్రికా ఇజ్రాయెల్ సఖ్యత పట్ల ఆందోళన

ఇస్లామాబాద్, మే 15 (సమాచార్)

ఇస్లామిక్ రాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశం నేడు దక్షిణాఫ్రికా-ఇజ్రాయెల్ సహకారాన్ని ఖండించింది. ఈరెండు దేశాలకలయిక ఆఫ్రికా అరబ్ దేశాల స్వాతంత్ర్యానికి ప్రమాదకరమైనదని సమావేశం పేర్కొన్నది.

సైప్రియట్ సమస్యలో గ్రీకుసైప్రియట్లతోపాటు టర్కిష్ సైప్రియట్లకు సమానహక్కులు ఉండాలనికూడా ఇస్లామిక్ రాజ్యాల సమావేశం కోరింది.

కరుణానిధిపై దర్యాప్తులో పాల్గొనే పక్క రాష్ట్రప్రభుత్వానికిలేదనివాదన

న్యూఢిల్లీ, మే 15 (సమాచార్)

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎమ్. కరుణానిధిపై గల అవినీతి ఆరోపణలను గురించిన దర్యాప్తులో అనుసరించవలసిన విధానానికి సంబంధించిన ప్రశ్నకు పార్లమెంటు సమాధానం నేడు నిర్ధారించింది. విషయంలో సంబంధంలేని, అవినీతిమైన సాక్ష్యాధారాలను ఏ రాష్ట్రం నుండి సేకరించి తీసుకోరాదని దర్యాప్తులో పాల్గొంటున్న అన్ని పార్టీల మధ్య నేడు ఏకాభిప్రాయం కుదిరింది.

కమిషన్ విన్న, ఈ రోజు సమావేశమయ్యింది. శ్రీ కరుణానిధిరోజాటు అవినీతి ఆరోపణలు గురించి మొదట అరుగురు సభ్యులతో ఒక కమిషన్ నేడు ఇన్‌వెస్టిగేషన్ చేయడం ఎమిటనవాదు ప్రభుత్వానికి లేదని అయన వాదించారు.

రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన విధించిన మదక్షిణమే రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతలన్నీ కేంద్ర ప్రభుత్వానికి చెందిపోయాయని అంటేలేక తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా ప్రభుత్వ ప్రతిపత్తి ప్రభుత్వానికిలేదని శ్రీ అవిత్యిబార్ పేర్కొన్నారు. అది కేంద్ర ప్రభుత్వానికి 'నేషనల్' లేక 'పీకెంట్'మాత్రమేనని అయన అన్నారు.



పంచాంగం

ఆదివారం, మే 16

వ్యక్తిశ్రీ బాంద్రమాన వసంతాన పంచత్సర వైశాఖ కృష్ణ తదియ పాయంత్రం గం. 4.05 నిముల వరకు తదుపరి తదియ మూల రాత్రి గం. 1.43 నిముల వరకు తర్వాత పూర్వాషాఢ వర్జ్యం ఉదయం గం. 10.40 నిముల నుండి మధ్యాహ్నం గం. 12.10 నిముల వరకు.

ఉదయ మధ్యాహ్న సమయములు ప్రయాణములకు, ఉద్యోగ ప్రయత్నములకు, క్రీడారంగ సంబంధ విషయములకు శుభము.

సాయంకాలము ఏ కొత్త ప్రయత్నములకూ శుభము కాదు. వ్యాపారపు ఒప్పందములు బహిరంగపరచుట శుభ పరిణామములు వీయజాలవు.

వ్యాపారరంగం:- వెండివంగారములు స్టాకులు పేర్చు యదార్థతముగా నుండును. నూనెలు నూనె గింజలు, ధర హెచ్చును. వస్త్ర, జనపనార ధరతగ్గును.

ఆంధ్రభూమి

ఆదివారం, మే 16

హర్షణీయమైన ఒప్పందాలు

శుక్రవారంనాడు ఇస్లామాబాదులో కుదిరిన ఒప్పందానికి భారత పాకిస్తాన్ ప్రభుత్వాలు రెండింటినీ అభినందించాలి — రెండు దేశాల సంబంధాలలోనూ ఒక నూతనాధ్యాయంప్రారంభమవడానికి ఈ ఒప్పందం తోడ్పడుతుంది:— ఉభయ దేశాలూ తమ జాత్య సంబంధాల పునరుద్ధరణకు అంగీకరించాయి:— రెండు దేశాల మధ్య పౌర విమానాల రాకపోకలుకూడా పునరుద్ధరించ బడతాయి:— అదే విధంగా రైలు ప్రయాణాల సౌకర్యాలుకూడా ఏర్పడతాయి:- పరస్పరం డిప్లమాటిక్ పరిగణనలతో పాటు ఏలైనంత త్వరలో రెండు దేశాలూ తమ తమ రాయబారులనునియమిస్తాయి కేంద్రప్రభుత్వం విదేశాంగ శాఖ కార్యదర్శి అధ్వర్యాన మన ప్రతినిధి బృందం ఇస్లామాబాదువెళ్ళి మూడు రోజులపాటు చర్చలు జరిపాయి;— చర్చల ఫలితమే ఈ ఒప్పందాలు:— మన ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ జగత్ మెహతా, పాకిస్తాన్ విదేశాంగ కార్యదర్శి శ్రీ ఆగాహిలాల్ ఎంతో ఓర్పుతో సమస్యలన్నిటిని చర్చించి, వాంఛనీయమైన రాజ్యతంత్ర దక్షతను ప్రదర్శించి, చివరకు పరస్పర ఆమోదయోగ్యమైన ఒప్పందాలను సాధించారు:- చర్చల అనంతరం ఢిల్లీ చేరుకున్న శ్రీ జగత్ మెహతాగారు సిమ్లా ఒడంబడికలో శేష భాగాలన్నీ ఇప్పుడు పూర్తి అయ్యాయన్నారు:- పౌర విమానాలు యథావిధిగా పయనించడమేకాక, రైల్వే గూడ్సు బళ్ళు, పాసింజరు బళ్ళు వాఘా-అత్తారీ సరిహద్దులదాకా వెళ్ళి అక్కడ సరుకులను, ప్రయాణీకులను మార్పిడి చేసుకుంటాయి:- మరొకముఖ్యమైన ఒప్పందం ఉభయ దేశాలమధ్య వాణిజ్య పునరుద్ధరణ:- లోగడ భారత పాకిస్తాన్‌ల మధ్య వాణిజ్యం ప్రభుత్వాల పరంగానే జరిగేది:- 1971 అనంతరం దానికి అంతరాయంకలిగింది. ఇప్పుడు వాణిజ్యాన్ని పునరుద్ధరించి, ప్రభుత్వాల స్థాయిలోనేకాక ప్రైవేటు రంగాల స్థాయిలోకూడా వ్యాపారాన్ని అనుమతించడానికి అంగీకారం కుదిరింది. ఈ వాణిజ్య ఒప్పందం వచ్చే జూలై 15 వ తేదీ నుండి అమలులోనికి వస్తుంది:— చర్చలసమయంలోఇస్లామాబాదులో తాను ఇచ్చిన విందులో ప్రసంగిస్తూ శ్రీ జగత్ మెహతా గారు ఉభయ ప్రతినిధి వర్గాలు సుహృద్భావంతో వ్యవహరించి, సత్ఫలితాలు సాధించటానికే ప్రయత్నించాయన్నారు:- ఇరుగు పొరుగు దేశాలమధ్య ఏర్పడినసమస్యలను పరస్పర సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకుని, ఉభయదేశాల మధ్య స్నేహ సహకారాల ప్రాతిపదిక వెయ్యడానికి ప్రయత్నం జరిగిందన్నారు:— ఉభయ దేశాలు తమ తమ ప్రత్యేక వ్యక్తిత్వాలనూ, ప్రాంతీయ సమగ్రతనూ పరిరక్షించుకుంటూ, ఆ పరిధికి లోబడి స్నేహ పూర్వకమైన, పరస్పర విశ్వాస పూర్వకమైన సంబంధాలను ఏర్పరచుకోవాలన్నారు.

గతంలోవలెకాక ఈసారి సంప్రదింపులు ఫలవంతమవుతాయనే ఆశ మొదటినుండీ కాన వచ్చింది:- మన కేంద్ర మంత్రివర్గం రాజకీయ వ్యవహారాల ఉప సంఘం వారు మన ప్రతినిధి వర్గానికి కొన్ని సూత్రాలను నిర్దేశించి, ఆ పరిధికి లోబడి ఏ మైనా ఒప్పందాలు కుదుర్చుకోవడానికి స్వేచ్ఛ నిచ్చారు;- సందర్భాన్ని బట్టి వ్యవహరించడానికి స్వేచ్ఛనిచ్చారు. అనగా చిన్నచిన్న విషయాలను ప్రతినిధివర్గానికే వదిలివేశారు:- మొదట్లో పాకిస్తాన్ ప్రధాని భుట్టోగారు చర్చలు కేవలంపౌరవిమాన సర్వీసుల పునరుద్ధరణకే పరిమితంకావాలని పట్టుపట్టారు. ఏతే, సమస్యలను ఘోరంగా పరిశీలించడం కుదరదనీ, సిమ్లా ఒప్పందంలో మిగిలిపోయిన భాగాలన్నిటిగురించీ సమగ్రమైన ఒప్పందాలకు రావలసిన అగత్యం ఉందనీ మనప్రభుత్వం స్పష్టంచేస్తూ వచ్చింది:- భుట్టోగారు చిట్టచివరకు సామరస్య ధోరణి ప్రదర్శించి, మన ప్రభుత్వం వాదనను అంగీకరించారు:- ఉభయ దేశాలమధ్య సత్సంబంధాలు నెలకొనాలంటే పాకిస్తాన్‌కూడా ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో వ్యవహరించాలి:- చర్చలు జరిగినప్పుడు భుట్టోగారుఇస్లామాబాదులోలేరు:- పర్యటనలో ఉన్నారు:— ఉభయ దేశాలతోనూ మిత్రత్వం ఉన్న కొన్ని దేశాల నాయకులనలహాపైన తాను భారత పాకిస్తాన్ సత్సంబంధాల సాధనకు తోడ్పడతానని అన్నారు:-మిత్రదేశాలపేర్లు ఆయన చెప్పలేదు కాని, వాటిలో ముఖ్యంగా ఇరాన్ పాలకులు భుట్టోగారికి చాలా వరకూ నచ్చచెప్పారని సులభంగా ఊహించవచ్చు:— ఇస్లామాబాద్‌లో చర్చలు జరుగుతున్నప్పుడు ఇరాన్ ప్రధాని ఢిల్లీలో ఉండటం యాదృచ్ఛికంకాదు:-ఇరాన్ రాజుగారికి ఒకపథకంఉన్నది ఇరాన్‌నుండి భారతదేశం వరకు మధ్యలోఉన్న రాజ్యాలన్నీ కలిసికట్టుగా వ్యవహరించి ఆర్థిక రాజకీయ ప్రయోజనాలను పెంపొందించుకోవాలని ఆయన ప్రబోధం:— తదనుగుణంగా పాకిస్తాన్ భారతదేశాలమధ్య సహకార్యఅవసరమని ఇరాన్ భావిస్తున్నది.

కొత్త ఒప్పందం భారత పాకిస్తాన్ దేశాలు రెండింటికీ ప్రయోజనకరంగా ఉంటుందనటంలో సందేహం లేదు:- చాలా కాలం నుండి రెండు దేశాల మధ్య సంబంధాలు అనేక ఎగుడు దిగుడులకు లోనై చిక్కుముళ్ళుపడ్డాయి. ఇప్పటికైనా గతాన్ని విస్మరించి నూతనాధ్యాయాన్ని ప్రారంభించగలిగితే బాగుంటుంది:- స్నేహపూర్వకమైన సహజీవన మొక్కటే వాంఛనీయమని గతానుభవాలు ఉభయ దేశాలకూ గుణపాఠాలు నేర్పాయని శ్రీ ఆగాహిలాల్ అన్నారు:- తమ పూర్వప్రవర్తనగురించి పాకిస్తాన్ పాలకులకు ఎటువంటి అభిప్రాయాలు ఉన్నా ఇకనైనా మైత్రికి, సత్సంబంధాలకు అంకురార్పణ జరిగితే మంచిది:— భారత ఉపఖండంలో మూడు దేశాలూ శాంతియుతమైన సహజీవనాన్ని అలవరచుకుని, ఆర్థిక ప్రగతికోసం పాటుపడటం అవసరం.

రుణవిధానాన్ని సడలించేదిలేదని ముఖర్జీ ప్రకటన

న్యూఢిల్లీ, మే 15 (సమాచార్)

గుత్తపంస్థలకు రాయితీలు ఇచ్చామా లేదా, విలాస వస్తువుల ధరలు తగ్గించి ధనిక వర్గాలకు సౌకర్యాలు కల్పించామా లేదా అన్న ప్రశ్న ముఖ్యంకాదని, అవి ఏర్పడకపోతున్నట్లుగాని, లేకపోతే పరిశ్రమలు పెట్టబడికి తగిన లాభాలు వస్తున్నాయా లేదా, శక్తిమేర పూర్తిగా ఉత్పత్తి జరుగుతున్నదా లేదా అనేదే ప్రధానమని రెవిన్యూ, బ్యాంకింగ్ వ్యవహారాల ఆర్థిక సహాయమంత్రి శ్రీ ప్రణబ్‌కుమార్ ముఖర్జీ విన్న లోక్‌సభలో అన్నారు.

కొత్త బడ్జెట్‌లో పరిశ్రమలకు ఇచ్చిన రాయితీలను, ఆర్థిక బిల్లుపై జరిగిన చర్చి సందర్భంలో మధ్యలో తోక్యం కల్పించుకొని సమర్థిస్తూ ఆయన అన్నారు.

ప్రస్తుతం రుణ విధానాన్ని సడలించే అవకాశంలేదని, గనరులకొరత ఉన్నపుడు ప్రధానమైన రంగాలను మాత్రమే ఎన్నుకొని రుణాలు ఇవ్వవలసి ఉంటుందని శ్రీ ముఖర్జీ అన్నారు.

మన్ను మినహాయింపునకు వ్యక్తిగత ఆదాయం పరిమితిని 8వేలనుండి 10, పన్నెండువేలకు పెంచడం సాధ్యంకాదని, ఇప్పటికే ఈపరిమితి సరాసరి తలసరి జాతీయాదాయ మొత్తం 890 రూపాయలకన్నా కొమ్మిదిరెట్లు ఎక్కువని ఆయన అన్నారు.

కృష్ణాజిల్లాలో 6 వ తరగతికి ప్రవేశ పరీక్షలు

మచిలీపట్నం, మే 15 (సమాచార్)

కృష్ణాజిల్లాలో ఆరవతరగతిలో చేరే విద్యార్థులకు కామన్ ప్రవేశ పరీక్షలను నిర్వహించాలని, ఐదవతరగతి కామన్ పరీక్షల లోపలే వీరి సమాధాన పత్రాలను జిల్లా మొత్తానికి ఒకేరోట దిద్దే పద్ధతిని ప్రవేశపెట్టాలని నిర్ణయించినట్లు జిల్లా విద్యా శాఖాధికారి శ్రీ డి.వి. వెంకట సుబ్బన్న మొన్న ఇక్కడ విలేకరులకు చెప్పారు.

ఈ పరీక్షలను ఏ యే తేదీల్లోనిర్వహించేదీ తరువాత తెలియ పరుస్తారు.

బాక్సైట్ నిల్వల వినియోగానికి రెండు ఫ్యాక్టరీల స్థాపన

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్టణం, మే 15

తూర్పు కోస్తాతీరంలో లభించే అపారమైన బాక్సైట్ నిల్వలను వినియోగానికి ఒరిస్సాలో ఒకటి, ఆంధ్రప్రదేశ్‌లో ఒకటి అల్యూమినం కర్మాగారాలను నెలకొల్పే అవకాశాలు ఉన్నాయి.

ఒరిస్సా గనుల, వాణిజ్య రవాణా మంత్రి శ్రీ మహాపాత్ర నిన్న ఇక్కడ పత్రికా విలేకరులకు పై వివరాలను చెప్పారు. బాక్సైట్ ఖనిజాన్ని వినియోగించుకోడానికి వాణిజ్యేదు కర్మాగారాల స్థాపన అవసరమని ఆయన అన్నారు.

ప్రపంచంలోకెల్లా భారీ బాక్సైట్ నిల్వలు ఈ కోస్తాతీరప్రాంతంలో ఉన్నాయని ఇటీవల ఇక్కడ సర్వేచేసినవిదేశీ బూగర్స్ శాస్త్రవేత్తలు చెప్పారని శ్రీ మహాపాత్ర పేర్కొన్నారు. ఈ బాక్సైట్ ఖనిజం పొరలు బాగా మందంగా ఉన్నాయని, ఇదిదాకా ఉత్తమమైన ఖనిజమని వారు పేర్కొన్నారు.

బాక్సైట్ విక్షేపాల అంశం కేంద్రానికి పంపించినపది గనుక ఎన్ని కర్మాగారాలను, ఎక్కడ నెలకొల్పాలన్న విషయంపై కేంద్ర ప్రభుత్వమే నిర్ణయం గైకొనాలని ఆయన అన్నారు.

అల్యూమినంకర్మాగారాలను నెలకొల్పడంలో సహకరించడానికి పోలియట్ ఇరాన్ ప్రభుత్వాలు ఆసక్తి కనపరుస్తున్నాయని ఆయన చెప్పారు.

లెబనాన్‌లో మళ్ళీ యుద్ధ విరమణ

ప్రధాని కరామీ ప్రకటన

బీరుట్, మే 15 (రాయిటర్)

లెబనాన్‌అంతర్యుద్ధంలో మళ్ళీకొత్తగా యుద్ధవిరమణకు అన్నివర్గాలు అంగీకరించాయని ప్రధానమంత్రి శ్రీ రషీద్ కరామీ ప్రకటించారు. గత అర్ధరాత్రినుండి ఇది అమలులోనికి వచ్చింది.

18 నెలలుగా సాగుతున్న అంతర్యుద్ధాన్నిఅంతమొందించే ప్రయత్నంలో గత రెండు మాసాల్లోను 40 వేలమంది నైతికులను సిరియా పంపినదని అభిజ్ఞ వర్గాలు వెల్లడించిన వెంటనే ప్రధాన మంత్రి ఈ ప్రకటన చేసినట్లు బీరుట్ రేడియో వెల్లడించింది.

ఉన్నత సైనికాధికారులతో సమావేశం జరిపిన అనంతరం ప్రధాని ఈ కొత్త యుద్ధ విరమణను ప్రకటించినట్లు ఆ రేడియో పేర్కొన్నది.

పశ్చిమాసియా దేశాలకు టెలిగ్రాం చార్జీల హెచ్చింపు

న్యూఢిల్లీ, మే 15 (సమాచార్)

పశ్చిమాసియా దేశాలకు, కామన్వెల్త్ రాజ్యాలకు పంపే టెలిగ్రామ్‌లు, టెలెక్స్ టెలిఫోన్ చార్జీలను నేటినుండి పెంచుతున్నట్లు కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపినది.

చింతపల్లి సమితిలో వనమహోత్సవసన్నాహాలు

దేవరకొండ, మే 15

చింతపల్లి వందాయతీ సమితిలో వచ్చే నెలలో పెద్దఎత్తున వనమహోత్సవం జరిపి 63 వేల మొక్కలను నాటాలని అధికారులు సంకల్పించారు.

జనసమీకరణ కార్యక్రమాల క్రింద చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఆటవీ శాఖ డెప్యూటీ రేంజర్ శ్రీ రామారావు పర్యవేక్షిస్తున్నారు. సమితిలోని అభ్యుదయ రైతులకు ఈ మొక్కలను పంచటానికి మండల విస్తరణాధికారి శ్రీ పాండురంగారావు ఒక విస్తృత కార్యక్రమాన్ని రూపొందించారు.

ప్రాంతీయబాపల అభివృద్ధికి కమలాపతి త్రిపాఠీ సూచన

న్యూఢిల్లీ, మే 15 (సమాచార్)

ప్రాంతీయభాషలు ఆయా ప్రాంతాలలో ఆ పరిపాలన భాషలు కావడానికి వీలుగా, వాటిని అభివృద్ధి చేయడం అవసరమని రైల్వేశాఖ మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి నేడు నొక్కి చెప్పారు.

శ్రీ కమలాపతిత్రిపాఠీ నేడు ద్వితీయ అధికారభాషా మహాసభలో ప్రసంగిస్తూ పైన పేర్కొన్న విధంగా అన్నారు.

హిందీని అంతర్రాష్ట్ర సంబంధభాషగా అభివృద్ధి ఎరవడానికి ప్రయత్నాలు జరపాలని కూడా ఆయన అన్నారు.

హిందీ, ఇతర భారతీయ భాషలు అభివృద్ధికావడం అని ఇంగ్లీషుభాషాస్థానాన్ని స్వీకరించడానికి తోడ్పడగలదని శ్రీ త్రిపాఠీ వివరించారు.

ఆంధ్రప్రదేశ్ విధాన పరిషత్తుసభ్యుడు శ్రీ వి. పి. రామారావారి ప్రసంగిస్తూ, కేంద్ర రాష్ట్ర ఎడుత్వాలు సమగ్ర భాషా విధానాన్ని రూపొందించాలని సూచించారు దీనివల్ల కేంద్రం ప్రాంతీయ భాషల అభివృద్ధి కోసం చర్యలు తీసుకోడమూ రాష్ట్రాలు హిందీ అవసరాలు చూడడమూ జరుగగలదని ఆయన అన్నారు.

హిందీ డైరెక్టరేట్ డైరెక్టర్ డాక్టర్ హరివంగ్‌లాల్ శర్మ ఇంగ్లీషు నుంచి వైజ్ఞానిక సాంకేతికసాహిత్యాన్ని హిందీకి అనువదించడంలోగల సమస్యలనుగురించి ప్రసంగించారు.

చిత్తూరు జిల్లా రైతులకు రుణాలకై 16లక్షలుమంజూరు

తిరుపతి, మే 15 (సమాచార్)

చిత్తూరుజిల్లా రైతులకు స్వల్పకాలిక రుణాలక్రింద పంపిణీ చేయడానికై రాష్ట్రప్రభుత్వం 16 లక్షల రూపాయలు మంజూరు చేసినది.

వ్యవసాయ పరికరాలు, ఎరువులు కొనుగోలు చేయడానికై వందాయతీ సమితులు, వ్యవసాయశాఖ ద్వారా ఈ సొమ్మును పంపిణీ చేస్తారు.

యుఎపిలో రబీ ధాన్యం సేకరణలో ఎంపిల తోడ్పాటు

లక్నో, మే 15 (సమాచార్)

ఉత్తరప్రదేశ్‌లో రబీధాన్యం సేకరణ పథకాలలో జిల్లా మేజిస్ట్రేట్లు కాంగ్రెస్ పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యులు శాసన సభ్యుల సహాయాన్ని స్వీకరించి, వీలైనంత వరకు వారిసూచనలను పాటించాలని సందేశాలు పంపినట్లు రాష్ట్ర ఆహార మంత్రి శ్రీ బలదేవసింగ్ ఆర్య నేడువిలేకరులకుచెప్పారు.

చిరుతపులితో బాలుని పోరాటం

రాయ్‌పూర్, మే 15 (సమాచార్)

భానుప్రతాప్‌పూర్ పట్టణానికి మూడు కిలోమీటర్లలో వున్న రావ్‌వాహి గ్రామములో పిన్నబాల పశహారేళ్ల బాలుడు ఒక పెద్ద చిరుతపులితో హోరాహోరీగా పోరాడినట్లు, ఇక్కడికి సమాచారం అందినది.

గ్రామస్థులు తనను చుట్టుముట్టగానే చిరుతపులి రెచ్చిపోయి వారిపైకి, బాలుని గాయపరచింది.

అప్పుడాక ధైర్యశాలిఅయిన 16 సంవత్సరాలబాలుడు దానితో కలియబడ్డాడు. హోరాహోరీగా పోరాటం జరిగింది. చిరుతపులి బాలిపై పంజా ప్రయోగించింది. కాని చివరకు ఆ బాలుడు తన గొడ్డలితో దానిపై దెబ్బకొట్టాడు.

మెందలికల్లులోని శేషదాసు మఠం పునర్నిర్మాణం

(ఆంధ్రభూమి విలేకరి)

గద్వాల, మే 15

గద్వాలతాలూకాలోని మెందలికల్లు ఆదిశేషక్షేత్రంలోని శ్రీ వేంకటేశ్వర దేవాలయంలో ఈనెల మొదటి వారంలో శ్రీ వేంకటేశ్వర కల్యాణాలు జరిగినవి. అపూర్వకళాన నిధులు కర్నాటక హరిదాస పరంపరకు చెందిన శ్రీ శేషదాసులవారి ఆరాధన కార్యక్రమాలుకూడ జరిగినవి.

ఈ ఆరాధనలకు మహబూబునగరం, రాయచూరు, హైదరాబాదు జిల్లాల నుండి అనేకులు శ్రీ శేషదాసభక్తులు వచ్చినారు. ప్రతిదినమూ పారాయణములూ, పవమాన హోమం వగైరా వైదిక కార్యక్రమాలు జరిగినవి, రోజూ దాదాపు ఏడు ఎనిమిది వందల బ్రహ్మణులకు సంతర్పణలు జరిగినవి. సంగీతరత్న శ్రీ హొళాంది నరసింహాచార్యులగారు, శ్రీ కొప్పరపు నరసింహాచార్యులు, శ్రీ కిరోషణీ అయిత్తా చార్యులు, హనుమంతాచార్యులు, శ్రీ రాఘవేంద్రదాసు తదితర ప్రముఖ విద్వాంసులచేత వైదిక పదారాధనలు, దాసుల మహాత్మ్యములు, మొదలగు ఉపన్యాసములు, పురాణ ప్రవచనములు జరిగినవి. శ్రీ రాఘవేంద్రదాసుల వారి సంగీత కార్యక్రమం, దశావతారనృత్యం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరిగినవి. పండితులకూ ఋత్విక్కులకు చివరి రోజు సన్మానసంభావనలు జరిగినవి.

వేంకటేశ్వర ఆలయ ప్రదేశంలోగల శేషదాసులవారి మంటపం పునరుద్ధరించాలనీ పాకశాల నిర్మించాలనీనిర్ణయించారు.

ఉత్తరాది పీఠాధిపతులు, మంత్రాలయ పీఠస్వాములు, కుందార్కేరి పీఠాధిపతులు పంపిన సందేశములు సభలో చదివి వినిపించారు.

మంటప నిర్మాణమునకూరదవిర్మాణము నకు అక్కడికక్కడే రెండు వేల రూపాయల విరాళములు వాగ్దానము చేయబడినవి.

జోగిపేటలో వెయ్యి గడ్డివోపులు దగ్ధం

(ఆంధ్రభూమి విలేకరి)

జోగిపేట, మే 15

జోగిపేటలో గురువారం అగ్నిప్రమాదంలో దాదాపు 25 ఇండ్ల దూపాయలు జరిపిచేసిన మొత్తం వెయి గడ్డివోపులు దగ్ధం అయ్యాయి.

జోగిపేట తాలూకాలోని ఆర్. ఇటిక్యాల గ్రామంలో ఈవారం సంభవించిన మరో అగ్నిప్రమాదంలో 23 గృహాలు దగ్ధం అయాయనీ, సుమారు 50 వేల రూపాయల ఆస్తికి నష్టం వాటిల్లిందనీ తాలూకా తహసీల్దారు చెప్పాడు.

తరచూ అగ్నిప్రమాదాలు జరుగుతున్నదృష్ట్యా జోగిపేట తాలూకామొత్తానికి ఒకటిలేదా రెండేపిడంగా జోగిపేటలో ఒక అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

టి.వి.నారాయణ విజ్ఞప్తి

కుటుంబనియంత్రణ లక్షణ జనపక పోషణకోసేవికి భవిష్యత్తులేదనీ, ప్రజలు మద్యపానంవంటి దుర్వ్యసనాలను వదలి ఆర్థిక పురోభివృద్ధికి తోడ్పడాలనీ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధ్యక్షుడు శ్రీటి వి నారాయణ అన్నారు. ఆయన మెదక్ జిల్లాలో పాదయాత్ర జరుపుతూ ఇటీవల జోగిపేట వచ్చిన సందర్భంగా జరిగిన సభలో ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు.

జోగిపేట వ్యవసాయ మార్కెట్టు కమిటీ చైర్మన్ శ్రీ సుబ్బగారి చంద్రయ్యఆర్య, పర్యక పంపం అధ్యక్షుడు శ్రీ నారాకృష్ణయ్య, ఉన్నిసంపం చైర్మన్ శ్రీమతి లక్ష్మణప్రసాదు ప్రసంగించారు. శ్రీయం. నారాయణ సందన సమర్పణ చేశారు.

అక్టోబర్‌లో ఏలూరులో రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సభలు

హైదరాబాద్, మే 15

వచ్చే అక్టోబర్‌లో ఏలూరులో ఆంధ్రప్రదేశ్‌లో ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు సభలను జరపడానికి నిర్ణయించారు.

డాక్టర్ రాజబహదూర్‌గౌడ్ అధ్యక్షతన ఈనెల 11న ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జరిగింది. బోనస్‌చట్టం సవరణ, నిర్బంధ డిపాజిటుస్కీములపరిమితిని పెంచడం శ్రామికవర్గాలకు నిన్నమా పెట్టబడిదారులకు అనుకూలమైన తర్క అని ఈకార్యవర్గం ఒక తీర్మానంలో పేర్కొన్నది. కనీసవేతనాల అమలుకై ట్రేడ్ యూనియన్‌లన్నీ పెద్ద ఉద్యమాన్ని ప్రారంభించాలని ఈ కార్యవర్గం కోరింది.

అసిహక్కు స్థానే ఉపాధి హక్కు

రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుని అనధికార తీర్మానం

న్యూఢిల్లీ, మే 15 (సమాచార్)

రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల నుండి ఆసిహక్కును తొలగించి, ఉపాధి హక్కును చేర్చాలనికోరుతూ, కాంగ్రెస్ సభ్యుడు శ్రీ నథీసింగ్ నిన్న రాజ్యసభలో అనధికారబిల్లు ఒకటి ప్రవేశపెట్టారు.

ఈబిల్లును శ్రీ టూపేడగు ప్ప (సిపిఐ) సమర్థించగా, శ్రీ ఓ. వి. త్యాగి (జనసంఘ్) వ్యతిరేకించారు. కాంగ్రెస్ సభ్యులు శ్రీయుతులు జగదీశ్ సింగ్, ఎన్. ఆర్. చౌదురి ప్రభృతులు సూత్రప్రాయంగా ఏకీభవించారు.

ఉత్పత్తి పెంచడానికి బ్యాంక్ రుణాల కొరత ఉండదు

రిజర్వ్‌బ్యాంక్ గవర్నర్ పూరీ హామీ

న్యూఢిల్లీ, మే 15 (సమాచార్)

ఉత్పత్తి, ఎగుమతుల అభివృద్ధికై నిధాయిలోచేసే కృషి కేవలం బ్యాంకుల నుండి సరఫరా కొరత కారణంగా కుంటుపడే పరిస్థితి ఎర్పడబోదని రిజర్వ్‌బాంక్ గవర్నర్ శ్రీ కె. ఆర్. పూరీ విన్నవించి ఇచ్చారు.

బ్యాంకింగ్ పరిశ్రమ కార్యకలాపాలు సమర్థవంతంగా నిర్వహించడానికి, తక్కువ ఖర్చుతో హెచ్చు ప్రయోజనాన్ని సాధించడానికి వీలుకలిగేట్లుగానే బ్యాంకు రుణాల రేట్లను నిర్ణయించడం జరిగిందని ఆయన అన్నారు.

పంజాబ్, ఢిల్లీ, హర్యానా వాణిజ్య పరిశ్రమల మండలి సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ పూరీ పై విషయాలుచెప్పారు.

ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి పోరాటం కొనసాగవలసి యున్నదనీ ఈ దృష్ట్యా బ్యాంకుల పరపతి సౌకర్యంపై అంక్షలనుకొనసాగించడం రిజర్వ్‌బ్యాంక్ ముఖ్య విధానమేనని ఆయన అన్నారు.

బడ్జెట్‌లో ప్రైవేటురంగ పరిశ్రమలకు లభించేటట్లు రాయితీలపరంగా ప్రైవేటు రంగం చెల్లించవలసిన పన్నులు 100 కోట్లు మేరకు తగ్గాయనీ ఇలా మిగిలే 100 కోట్ల సొమ్ము ఆ పరిశ్రమలలో పెట్టుబడగా ఉపయోగించి ఉత్పత్తినీ ఉద్యోగావకాశాలను పెంచడానికి కృషిచేయవలసి యున్నదనీ ఆయన అన్నారు.

ఉత్పత్తి, ఎగుమతుల అభివృద్ధికై నిధాయిలోచేసే కృషి కేవలం బ్యాంకుల నుండి సరఫరా కొరత కారణంగా కుంటుపడే పరిస్థితి ఎర్పడబోదని రిజర్వ్‌బాంక్ గవర్నర్ శ్రీ కె. ఆర్. పూరీ విన్నవించి ఇచ్చారు.

బ్యాంకింగ్ పరిశ్రమ కార్యకలాపాలు సమర్థవంతంగా నిర్వహించడానికి, తక్కువ ఖర్చుతో హెచ్చు ప్రయోజనాన్ని సాధించడానికి వీలుకలిగేట్లుగానే బ్యాంకు రుణాల రేట్లను నిర్ణయించడం జరిగిందని ఆయన అన్నారు.

పంజాబ్, ఢిల్లీ, హర్యానా వాణిజ్య పరిశ్రమల మండలి సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ పూరీ పై విషయాలుచెప్పారు.

ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి పోరాటం కొనసాగవలసి యున్నదనీ ఈ దృష్ట్యా బ్యాంకుల పరపతి సౌకర్యంపై ఆంక్షలనుకొనసాగించడం రిజర్వ్‌బ్యాంక్ ముఖ్య విధానమేనని ఆయన అన్నారు.

బడ్జెట్‌లో ప్రైవేటురంగ పరిశ్రమలకు లభించేటట్లు రాయితీలపరంగా ప్రైవేటు రంగం చెల్లించవలసిన పన్నులు 100 కోట్లు మేరకు తగ్గాయనీ ఇలా మిగిలే 100 కోట్ల సొమ్ము ఆ పరిశ్రమలలో పెట్టుబడగా ఉపయోగించి ఉత్పత్తినీ ఉద్యోగావకాశాలను పెంచడానికి కృషిచేయవలసి యున్నదనీ ఆయన అన్నారు.

ప్రైవేటు రంగపరిశ్రమలు అభివృద్ధికి నాదనలో ఎదురయే సమస్యను ఎదుర్కొని స్థిరత్వాన్ని సాధించుకొనగల్గాలనుని విశ్వసిస్తున్నానని శ్రీ పూరీ అన్నారు.

1950 51 నుండిపోలా ఇండియాఇతర దేశాలలో పోల్చిచూస్తే సాధ్యమైనంతమేర ధరల స్థిరీకరణను సాధిస్తున్న విశేషమేనని అభివర్ణించి పాలించినీ ఇండియాలో ద్రవ్యోల్బణం అదుపుతప్పకుండా ప్రవర్తించాలని రిజర్వ్ బ్యాంక్ స్థాపించాయనీ ఆయన అన్నారు.

విమానాశ్రయం వద్ద ఆయనకుపశ్చిమ బెంగాల్ గవర్నర్ శ్రీ ఏ.ఎల్. డయాస్ ముఖ్యమంత్రి శ్రీ ఎస్.ఎస్. రే ఇతర మంత్రులు, కేంద్రరాష్ట్రప్రభుత్వాల ఉన్నతాధికారులు స్వాగతం చెప్పారు.

రాష్ట్రపతి ఫక్రుద్దీన్ కలకత్తా రాక

కలకత్తా, మే 15 (సమాచార్)

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ నేడు కలకత్తా వచ్చారు. కలకత్తాలో ఆయన రెండు రోజులుంటారు.

భారతపాకిస్తాన్ దేశాలమధ్య కుదిరిన ఒప్పందం గురించి విలేకరులు అడుగగా అన్నిదేశాలలోను ముఖ్యంగా ఇరుగు పొరుగు దేశాలతో సత్సంబంధాలు కొనసాగించుకుంటున్నాం అని ఆయన అన్నారు.

విమానాశ్రయం వద్ద ఆయనకుపశ్చిమ బెంగాల్ గవర్నర్ శ్రీ ఏ.ఎల్. డయాస్ ముఖ్యమంత్రి శ్రీ ఎస్.ఎస్. రే ఇతర మంత్రులు, కేంద్రరాష్ట్రప్రభుత్వాల ఉన్నతాధికారులు స్వాగతం చెప్పారు.

ముక్కిడి గుండం లంబాడాతండాల పూరిళ్ళు దగ్ధం

(ఆంధ్రభూమి విలేకరి)

కొల్లాపూర్, మే 15

కొల్లాపూర్ సమితిలోని ముక్కిడి గుండంలో లంబాడాతండాలకు చెందిన ముప్పైరెండు పూరిగుడిసెలు ఇటీవల ఒక అగ్ని ప్రమాదంలో దగ్ధమయ్యాయి. వివరితమైన ఎండవేడిమి వల్ల ఈ ప్రమాదం సంభవించినట్లు భావిస్తున్నారు. డిప్యూటీ తహసీల్దార్ శ్రీ ఫ్ ప్రమాదస్థలానికి హుటాహుటిన అగ్ని బాధితులను పరామర్శించి బాధిత కుటుంబాలకు పండుగపాయల పొట్టన కొల్లాపూర్ తహసీల్దార్ సహాయాన్ని అందజేస్తున్నారు.

కంజార్ గ్రామంలో వేసవి శిబిరం

(ఆంధ్రభూమి విలేకరి)

విజయవాడ, మే 15

విజయవాడలోని గిరిజన ప్రభుత్వ కళాశాల జాతీయ సేవాపథకం విభాగం వారు ఇక్కడకు ఐదు కిలోమీటర్ల దూరంలోగల కంజార్ గ్రామంలో ఈనెల 14వ తేదీనుండి వేసవి ప్రత్యేకశిబిరాన్ని నిర్వహిస్తున్నారు. 20వతేదీవరకూ ఈ శిబిరాన్ని నిర్వహిస్తారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ టి.పూర్ణచంద్రరావు, లెక్చరర్ శ్రీ ఏ.మధుసూదనరావు పర్యవేక్షిస్తున్నారు గ్రామంలో కిలోమీటరు పొడవున రోడ్డు నిర్మాణం, వీధులను శుభ్రపరచడం, పంచాయతీ కార్యాలయం భవనాలను మరమత్తు చేయడం, ప్రజలకు కుటుంబనియంత్రణ, పారిశుద్ధ్యము, 20 సూత్రాల కార్యక్రమం తదితర అంశాల గురించి తెలియచెప్పడం కార్యక్రమంలోనిభాగాలు.

శాసనసభ్యుడు డాక్టర్ వి. శుక్లధరరావు, మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి కమిషనర్ శ్రీ నీ కృష్ణస్వామి ఉస్మానియా విశ్వ విద్యాలయం కార్యక్రమాల సమన్వయకర్త శ్రీ ఏ.ఎం.నోవర్లన్ శిబిరాన్ని సందర్శిస్తారు. శిబిరం

ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవ సంచిక

ఆదివారం, 16-5-1976

ఏదీ న్యాయం

— రాజీవ

రాధమ్మ స్కూలుకి వెళ్ళగానే ఒక్కో టీచరుని అమాంతం కౌగలించుకుని ఎలా ఏడవాలో యింటో ఎంత రిహార్సలు చేసుకున్నా ఎరీక్ష తప్పిన విద్యార్థి అయింది. అయినా ముఖం క్రిందపెట్టుకుని కొంగుతో కనబడకుండా కళ్ళుకుని వెక్కిళ్ళు పెట్టింది. టీచరంతా సానుభూతి చూపిస్తారు. రాధమ్మతో బాగా స్నేహం ఉన్న టీచర్లయితే. "పోతేపోనీ ఇంకో సారి తీందేమిటి!" అన్నారు.

పెద్దటీచరు ఆఫీసు రూముకి పిలిచి రాధమ్మ కంటే ముందుగానే కొంగు అడ్డుపెట్టుకుంది. ముక్కు చీదుకుంటూ ఎంతయినా రాగి పెసరంత బొట్టుతో కళకళలాడుతూ ఉండేదానివి. అయినా యివ్వాళ్ళ రేపు బొట్టు గా జుంకా పువ్వులు తీసేస్తున్నారా ఫేషటీ. పీ బాధ సంగాని!" అని మందలింపుగా అంటేకూడా!

పెద్దటీచర్ మూడ్ గమనించిన రాధమ్మ

"ఒకనెల వెంపు కావాలండీ! అర్జంటుగా..." అంటూ దేర్ మంది. ఈ పెద్దపేడుపులు ఏడవలేనం. కొత్త పాతచ్చేదాక వెంపు తీసుకుంటే మంచివని మనసులో అనుకుంటూ!

"అప్పుకుంటా తీసుకో" అంది పెద్దటీచరు.

* * *

రాధమ్మ రాదగా వి. ఇడి చదువు తున్నప్పుడు పక్కింటి ఆశోకన్ రాం ఒంటిగా ఉందని తోడుగా ముద్దుట చెప్పడానికి వచ్చేవాడు! ఆశోకన్ రాధ యింటికి రావడం చూసి చాలా మంది పద్దానుకున్నా మంచిమొగుడు రావటం మేనేజరు. ఆరాపడం శృతి మించి రాధమ్మకు కడుపొచ్చింది.

"వచ్చింపటోలో వచ్చింది. తీసు కోటం నాచేతకాదు పెళ్ళి చేసుకో!" అంది రాధ తనకంటే 20 ఏళ్ళు పెద్ద వాడైన ఆశోకన్‌తో.

"చేసుకోవాలా ఏమిటి! నీ మీదొట్టు నీతోనే ఉంటా! అన్నాడు ఆశోకన్.

ఆశోకన్ ప్రొద్దుటి నుండి సాయంత్రం వరకూ తలుపు తాళం పెట్టి తిరిగొచ్చే ఉద్యోగం చేయటానికి కాదని ఎవరినైతే నా పోపెట్టి ఎట్టం గడుపుకుందామా అనే అన్వేషణతో నని రాధమ్మకి. తనవాటా ఆశోకన్ వాటాలోకి మార్చిన రెండో నెలలోనే తెలిసింది. వెంటనే తన వి.ఇడి మానుకుని ఉద్యోగ ప్రయత్నం చేసింది.

రాధమ్మకు నెలలు పెరిగాయికాని ఉద్యోగం దొరకలేదు. అక్కడి వాళ్ళంతా రాధమ్మను "నీ ఊరికిపోవే ఏడు నిన్ను చూడు" అనారు.

అందినట్టే అయినా తన కడుపులో బిడ్డకు ఆ మాదినివాడే తండ్రిమరి! "నేరే నువ్వు బయలుదేరు" అని ఆశోకన్‌తో తన ఊరు వచ్చింది. అక్కడి టీచరు పోస్టులో చేరింది. ఆశోకన్ రాధమ్మకు జీతం వచ్చాక వచ్చుకుని మళ్ళీ వస్తానని పోయాడు. ఆ పోవటం-రాధమ్మ బిడ్డకు పదోనెల వచ్చాక తిరిగొచ్చాడు ఆశోకన్. 61 వ తారీఖున రాధమ్మ జీతం పుచ్చుకొని తిరిగి బయల్దేరుతుంటే-రాధమ్మ "అర్జ మొగడిని నిను యీ ఊరికి తేవటం ఎంత పొరపాటయింది!" అని నెత్తి కొట్టుకొంది - చుట్టు ప్రక్కల ఎవరికీ వినబడకుండా:

"ఆశోకన్ ఉన్న ఆ ఒక్క కోణాలో పుట్టిన రెండో దానికి మూడెళ్ళు నిండాయి.

ఆ పిల్లలకు అయ్యెవరో తెలియని వారకంటే- ఊళ్ళోవాళ్ళు "నీ మొగుడెడి! పిల్లలు అతివారా!" అనే పేలాది ప్రశ్నలు చాటు గుసగుసలకు గుండె నిండిపోస్తోంది.

ఇప్పుడు యిద్దరు పొరుగు ఊరు అడుగుతుంది రాని రేపు పిల్లలుహాడా ఎన్ని యక్షప్రశ్నలు వేస్తారో అని తియబడిరని.

పెరే ఊరు ట్రాన్స్‌ఫర్ చేయించుకొని నెలరోజులూ పాత ఊర్లో ఉండి "మొగుడు దొరుడాడు" లివు పెట్టుకొని సామాన్లు తీసుకొని పిల్లలతో కొత్త ఊరు చేరింది రాధమ్మ.

* * *

పెద్దటీచరు కబురు చేసారంటే గుర్తుకొస్తే "గుడ్ మార్నింగ్" అంటూ వచ్చే రాధమ్మకు. పెద్దటీచరు సీటియస్ ముఖం చూసినదికి భోరుమంచుకు పోయింది. మాట నగంలో మింగేసింది.

"కి ఇడి గారి ముందు నిన్ను తలిపంపు కలయింది. శ్రీ జాతికే అవమానం. లిస్ట్ సజీవంగా ఉండగా యీ పిపం చేయకుం. టీ-" శ్రీ జాతి ప్రతినిధిగా ఆపి రాధమ్మ ముఖం చూడటానికే అవహ్యించుకున్నట్లు తల తిప్పుకుంటుంది

"మీరు వెదే. నాకు..." రాధమ్మకు అర్థమైనా కానట్లనిపించింది "నీకు ప్రస్తుతంగా డీ ఇ ఓ దగ్గరకు వెళ్ళి నెను. నకిలీగా ఉన్నానని చెప్పుకున్నారు." గట్టిగా అరిచింది పెద్ద టీచరు.

రాధమ్మ ఆఫీసు గదిలోనుండి బయటకు వచ్చింది కొమురయ్యకి వెళ్ళిన బస్సోలేక పోయింది. పలువు టీటీ పట్టి యింటికెళ్ళింది.

* * *

మూడ్రోజుల క్రితం ఆశోకన్ రావడం- తను "యిన్నేళ్ళు ఎక్కడ బతికున్నదీ తెలియక పిల్లల కోసం. సమాజంకోసం యిలా అయ్యానినడం- అతను పైసలివ్వ లేకపోవటం తన దగ్గర డబ్బివ్వ లేనపడం. అయితే హైలెటికి పోతా. అల్లరిపాలవుతావు- అని బెదిరించడం గుర్తొచ్చింది.

అలా అని అతను పెళ్ళి-రాధమ్మ తన పరిస్థితి అలోచించి అర్థంచేసు కుంటాడని అనుకుంటుంది. ఎటుతిరిగి మోసపోయింది. ఓడిపోయింది-బ్రతు కంతా చిగురులే వాడి పోయి వృధాచేసుకుంది తనే: కవీసం అతని పిల్లలైన- వీరి భవిష్యత్తుకోసం తన చేసిన యీపనికి పెచ్చుకోక పోయిన మౌనంగా ఊరుకుంటా దిపుకొంది. తన ఊరు చేరుకుంటాడనుకుంది. కాని ... కాని ... అయినా చట్టం సమాజం మగవాడి పక్షానే ఉన్నాయి ధర బ్రతికి ఉండగా తప్పాలనటం తప్పు. అతను భర్తకాదు. పెళ్ళవ లేదంటే. పెళ్ళాకుండా పిల్లతో కనడం యింకా పెద్ద తప్పు. అతను పైసలు కోసంగాని పెళ్ళాం పిల్లలు కావాలని కాదంటే. పైసలు పుచ్చుకుడి కిచ్చికపోవడం ఎక్కువతిలకు మరి పెద్ద తప్పు!

నాలుగేళ్ళు అతను రాకపోయినా- ఎక్కడో ఓ చోట ఉన్నాడుగా అని ఎదురు చూసినప్పుడు. "మెగుడేడి. ఎక్కడున్నాడు. ఏదిలేసాడేమో. ఏం చూసాడో. లేకపోతే పిల్లల కోసమైనా రాడా." అంటూ దుమ్మెత్తి పోసారు. "జీవితం ఎలాగూ పోయింది. యింకే మిటి- అతను ఇండీ. ఇచ్చీ- నుకుంటే దేయింది- పిల్లలకోసం యిలా మోసు చేసుకుందా "మనుకుంటె"- యిలా అయింది.

ఏది న్యాయం?

తనలా మోసగింపబడినస్త్రీలు ఎలా జీవించాలి? వారిపట్ల సమాజానికి చట్టానికి ఉన్న బాధ్యత ఏమిటి? ఇచ్చే రక్షణ ఏమిటి?

"పెళ్ళయినా- మూడెళ్ళు ఒకరి కొకరు దూరంగా ఉంటే విడాకులు యిచ్చినట్టే లెక్క. నీ పిల్లలు కూడా తండ్రిని గుర్తుపట్టలేరు. నీ నిర్ణయం మంచిదే. లే రాధా!" మూడేళ్ళ తలపు తెరిచి వెలుగు తెచ్చింది శాంతి- తన తోటి మరో టీచరు.

"ఈ వ్యవస్థలో యిలాంటి అవగాహన ఎందరి కుంటుంది శాంతి!" అంటూ బాధపడు మంది. పాతికేళ్ళకే రాధమ్మగా మార్చుకున్న రాధ.

వాడిన పూల తీగె

"సిస్టర్! ఆంబోనెంబరు బెడ్ పేషంటుకి ఇంజక్షన్ ఇచ్చారా?"

"యస్ డాక్టర్!"

"పేట్యంటెంట్" బాల్లు ఒక ఒక లాడించుకుంటూ, ఫుట్‌బాల్ పైట్ సూట్‌లో పీ.టి.గా కనిపోయాడు డాక్టర్ మధు

ఈ మాటలు బెడ్‌మీద నుకుని. ఏదో ఆలోచిస్తున్న పార్వతికి- పిన బడాయి ఆమె మోహం ఏదో పదు భావంతో రాగంతగ పయింది. డాక్టర్‌కి నేరంకె 'ఎంతర్విద్ధి' అను కుంది. నా అనేవాళ్ళులేని-అంధకార మయ జీవితంలో, తనకేమో తనైనా శాంతి నిచ్చినవ ఈరోజులే ఆమె కొంది పార్వతి తనపుట్టగానే' తల్లీ తండ్రీ మాణించారు. టా మి కి

కారమే. ఆలనాపాలనా లేక అనాథాశ్రమపు కలుషిత వాతావరణంలోనే 18 సంవత్సరాలు గడిచిపోయాయి

అందంగా ఉన్న, వయసులోని అమ్మాయి ఇటువంటి అశ్రమాల్లో పుండంకె ఎటువంటి పరిస్థితులు నెదుర్కొన్నదనేదు బ్రతుకంతని కెటుక అర్థిస్తే కొట్టియదే దివ అంశం పరిస్థితి కొంత మెదుగని పించినా, భయంకరమైన ఆ ఆవాద బ్రతుకు బాధాకరంగా ఉండేది పార్వ తికి. ఆటువంటిస్థితిలోనే తనకి తీ పియవ్యాధి అంకురించింది. పార్వతి కిది విడుగుపాటయింది. ఇక బ్రతక టం అనవసరమని, అల్ల హత్య చేసుకోబోతుంటే.. ఎర్రగాడ్ అస్ట్రైజర్ ఎదురు అడ్డుపడాడు. అత్మ హత్య మహాపాపమని జీవితంలో ముందు సుఖపడతావని పర్మాదేతీసు కొచ్చి ఈ శానిటోరియంలో చేర్పిం చాడు. తన్ను ప్రత్యేకంగా డాక్టర్ మధుకి అప్పచెప్పాడు. నిరాశా నిస్పృ హలతో నిండిన తనజీవితంలో డాక్టరి మధు ఎరిగినయం అనందంతో నిండి పోయింది. ఎన్నో భయంకరమైన రాత్రులు నిద్రలో ఉలిపాడక, గిల గిలా తన్నుకుంటాంకెదగ్గరికూర్చుని, విప్పుచుద రాడ్డా, లాలిస్తుంటే "భగ వాన్! ఈ మధుర క్షణాల్లోనే నన్ను విడిగ్గరు. తీసుకో" అని ప్రార్థించేది పార్వతి. ఎవరికోసం దేనికో బ్రత

రాలి? అని ప్రశ్న ఆమె మదిని పరచి పోయింది. జీవితంమీద మమత. ఏవో కోరికలు కలగసాగాయి ఆమెకు. సాంస్థ్యం చేజారిన వెంటనే.- ఆమె మదిలో కొలుకొసాగింది.

ఎక్కువో గడియారం 10 గంటలు కొట్టింది. ఆ వెనకే బ్యాట్లమీడుతో ఉల్లాసంగుండింది పార్వతి. "పెషెంటయింపో తెలుసా? రాత్రుళ్ళు తొండ రగా పడుకోమని ఎన్నిసార్లుచెప్పాను? డాక్టర్ మాట వినకపోతే ఎలా?" డాక్టర్ మధు మందలింపు స్వరంతో అన్నాడు. "నిద్రరావటంలేదు డాక్టర్! ఏం చెయ్యను?" పార్వతి మాటలకు, తుర్రిళ్ళుపడ్డాడు డాక్టర్. దగ్గరగావచ్చి, ఆమెను పరికిస్తూ. "నో పేషెంట్! కండిషన్ ఈజ్ పర్ఫెక్టలీ ఆల్‌రైట్, జెల్‌మీ వాట్ ఈజ్ యువర్ ట్రబుల్? నువ్వుతో దగ్గరగా నిలబడ్డ డాక్టర్, ఆ అర్ధరాత్రి పార్వతిని ఉక్కిరి బిక్కిరి చేసింది. నిద్రతో తలే తలేక దిండులో మొఖం దాచుకుంటూ, "ఏం లేదు డాక్టర్! పడుకుంటున్నాను లెండి" అంది. కిల్కిలలిచిన సుందర కళ్ళలా పంపటం తిరిగి పడుకున్న పార్వతిని చూసి డాక్టర్ తేలికగా నిట్టూరుస్తూ వెళ్ళిపోయాడు.

ఆ రాత్రి పడుకుంటూ, ఇక కొద్ది రోజులలో ఆమెను డిస్చార్జ్‌చేయమని చెప్పవచ్చు అనుకున్నాడు డాక్టర్. మరణోన్ముఖమైన ఒకస్త్రీని రక్షించిన తృప్తి. ఆతన్ని పులకింప జేసింది." అనేక ఈ రోగులకు తిరిగాల్లోకంకె మధ్యలోనే రోగం వక్కువ. ముగిదీ మనస్సుపాడు చేసుకొంటాడు ఏవేవో ఆలోచించి " అనుకుంటూ తృప్తిగా నిద్రపోయాడు డాక్టర్ మధు

"ఈ రోజు మీమ్మల్ని డిస్చార్జ్ చేస్తున్నారు తెలుసా?" నవ్వుతూ అడిగే సిస్టర్ మాటలోకి ఆశగా చూచింది పార్వతి. ఇంతలో డాక్టర్ మధు రావటంయాసి, నర్స్ దూరంగా వెళ్ళిపోయింది. "పార్వతీ, ఈరోజు నువ్వు ఇక్కడనుంచి వెళ్ళిపోవాలి. నువ్వు ఇప్పుడు పూర్తి హెల్తీగా తయా రయ్యావు తెలుసా? ఉరికే దిగులు పెట్టుకొని ఇటు ఎంటి రోగాలు తెచ్చు కోకు. ఆమె చేతులను తన చేతులతో తడిమేస్తూ, ఉత్సాహంగా అనాడు డాక్టరు. కృతజ్ఞతతో నిండిన పార్వతి కళ్ళు మెరుస్తుంటే ఒకసారి అతని వైపు చూస్తే తలదించుకుంది. ఏవో చెప్పబోయిన ఆమెను మధ్యలో ఆపేస్తూ, ఇంకా ఎక్కువ కెమోలెమ్ మంగ తీర్గా మాట్లాడుకుందాం కాని! నాయంకాలం మా క్వార్టర్స్‌కి రా. మొదటివిలు మా ఇంట్లోచేద్దువుగాని" తన మామూలు హుషారుతో కోడిలో వెళ్ళిపోయాడు డాక్టర్ మధు

ఎన్నో మధుర మైన కలలతో, కోరికలతో కొత్తపెళ్ళి కూతురిలా తలదాచుకొని, డాక్టర్ మధు ఇంట్లో అడుగుపెట్టింది పార్వతి. "వాట్ మేడమ్! అంత సిగ్గుపడాలేం! డాక్టర్ భయం నిగ్గమిటని మాట్లాడుకుందాం అనేకాబాయిలే! రా! రా! కూర్చో! కుర్చీ చూపించి లోపలికెళ్ళాడు మధు బయాబా వాళ్ళ అమ్మగారిని తీసు కొస్తాడుకాబోలు. నడుచుకుని కూర్చుంది పార్వతి. మధు తుర్రాడతో చేతులు తుడుచుకుంటూ బయటకు వచ్చాడు. అతని వెనక ఒక పాతికేళ్ళ యువతి కాపీ. టిఫిన్లతో నవ్వుతూ వచ్చింది. డాక్టర్ మొందుకొచ్చి. "మా గృహ లక్ష్మి. ఇంటి దీపం. నవ్వుతూ పార్వతికి పరిచయం చేశాడు. తెల్ల బోతున్నపార్వతి మొహం తనకర్థకు కనపడకుండా డాక్టర్ అతు నిజ్జని, స్వయంగా తన చేతులతో కాపీ కప్పు పార్వతి కందించాడు మధు. విరాళ, జాలి, బాధ పెనవేసుకొని, తనపైనే చూస్తూ. "పార్వతి కళ్ళలో కన్ను కలపకుండా తాగు పార్వతీ!" అదే కిందిగా పలికిన డాక్టర్ మాటలకు యాంత్రికంగా కాపీ. టిఫిన్లు పూర్తి చేసింది పార్వతి. "మ గురించి మీవారు ఎప్పుడూ చెప్పుంటారు. మీకు తగ్గకుం తగ్గ మనకమయంగా చెప్పు కుంటున్నా మ" నవుతూ మాటాడే భారదివైపు సరిగా కన్నెత్తి చూడలేక పోయింది పార్వతి. ఏవో ఆలోచిస్తూ, తాన్యంలోకిచూస్తూ మాట్లాడే ఆమెను చూసి భారది [illegible] పోయింది. డాక్టర్ మధు రండి ఏదోలా చూస్తుడగాని అంటూ పార్వతిని లేపతిని తనతో తీసుకెళ్ళుతుంటే, కాపీ కప్పులతో ఇంట్లోకి దారితీసింది భారది. "అయన తత్వం తనకు తెలుసు అందరితోనూ సరదాగా ఉంటారు. అందులో రోగు లంటే ప్రత్యేక శ్రద్ధ" అనుకుంది ఆమె.

లోటలో ఆమెను ఒక పేషెంట్ బెంచీమీద కూర్చోబెట్టి. తాను ప్రక్కనే కూర్చుంటూ. "ఎందు కలవుతావ్?" అని మాటిగా కళ్ళలోకి చూస్తూ అడిగాడు డాక్టర్. పార్వతి మాట్లాడ లేదు అనే ఫోజు పెట్టుకుని. కళ్ళ లోకి చూస్తూ "చెప్పు కోవమా!" అడిగాడు అతను. పార్వతి కళ్ళల్లో నిండిన నీరు జారులుగా జారి అతని చేతులపై పడింది.

డాక్టర్ కదిలిపోయాడు. ఆమె చేతులను తన చేతులోకి తీసు కుంటూ "నేను కొన్ని మాటలు చెప్తాను. పార్వతీ! శాంతంగా వింటావా? పార్వతి మాట్లాడ లేదు.

"నీ మనసు నా కర్థం అయింది. పార్వతీ! నువ్వు ఎవరికోరికలు పెంచు కొన్నావు. బహుశా. నేను వాటిపుట్ట కక. వ్యక్తికి దొహం చేసేవుంటాను. నాకు తెలియకుండా అది జరుగలేదు. ఒక పేషెంట్ విపరీత పరిస్థితులలో, పిగలలో కుంగి కృంగిపోతుంటే "పరిణవలేని నాహృదయం అందుకు ప్రోత్సహించింది. నిన్ను ప్రతిక్షణం లో. నీలో ఆశలు నింపి. జీవం పొయ్యాలని నేరెంత కృషిచేశాను ఆ భావంతుడికి తెలుసు వార్తతే!. నువ్వు రోజురోజుకు కోలుకుంటుంటె నేను సంతోషించినంతగా మరెవ్వరూ సంతోషించి ఉండరు. రాత్రిళ్ళు, నా పాటలతో, మందులతో క్రొత్త ప్రాణం పోసుకుని, నువ్వు కలకలలాడుతుంటే, నన్నుకి పరికి, తన నన్నవిచూసే కలగే లేనందం నాకు కలిగింది పార్వతీ! ఏవో సాన్లు నాకు పెళ్ళయిందనీ ఒక పాప ఉందని చెప్పాలని పించిన, అనవసర మను కొన్నాను పార్వతీ!

(మిగతా 4 వ పేజీలో)

నవ కాంతి కిరణాలు

—అడవికొలను పార్వతి

సాటి రచయిత ప్రతిభ చూడలేక
విషం దాచిన చిరునవ్వుల్ని వెలికక్కి
కత్తులవారి మన సత్యాలు మారి రోజుకోసం
న్యాయం. ధర్మం. అనురాగం. అమృతమయం రచనల్లో నిలిపి
అవరణలో అయువత స్వార్థాన్ని పదులుకోలేని
వారి అతలు పరిణతి చెందేరోజు కొసం
రచయిత రచనల్లో వలెనే
మాటల్లో చేతలో శాంతికాంతి వెలిపరిని
ఈర్ష్యా ద్వేషాలు మారంగా వినిరి
జాట్టిగా సాహితీ రసామృతంలో
రాగమయంగా చేసే రచయిత అంతర్యం
ఒకసి అంతరింగాలా అంధారే రోజుకోసం
ఇక్కడి ఈ తిమిరలోకంలో
వెయ్యికళ్ళు విప్పి వేచి చూస్తున్నాను
రచనా రంగంలో కాలుష్యం ప్రవేశిస్తే
మనస్సులు మలిన మౌతాయి
మానవతా నవకాంతి కిరణాలు ప్రకాశిస్తే
జాట్టులో అంధకారం తొలగిపోతుంది.

యం. జి. శాస్త్రి

(గత వారం తరువాయి)

కరీంనగర్ సాహితీ వికాసం

జగిత్యాలనానుకొనివున్న కొండుర్లు సాహితీ కార్యక్రమాలలో అగ్రగాం బూలము నందుకొన్నది. ఇక్కడి భారత సాహితీ సంస్థ ఆధ్వర్యాన అనేక కార్యక్రమములు జరిగినవి. ఈ సంస్థ కార్యదర్శులైన శ్రీ అందె వెంకటరాజముగారు విద్యుత్ కవులు వానమామలై పరిదాచార్యులవారి ప్రియశిష్యులు వీరికి "పదుకవి" అనే సార్థకమైన బిరుదు వున్నది వీరి కవితలు నారాయణరెడ్డి దాశరథి అవధాని మొదలైన ప్రముఖుల చేత మెప్పును పొందినవి. వీరు పద్యగద్యములను హృద్యముగా నడిపించే ప్రతిభాశాలురు. వీరిరచనలు. (1) నవోదయం ఖండకావ్యం. ఇదివరదా చార్యులవారికి అంకితమియబడినది.

(2) భారతజాజీ. నాటికల సంపుటము (3) మణిమంజూ, వ్యాగేయ సంకలనము. (4) బువనవిజయం. నాటకం, ఈ నాటకం కరీంనగర్ జిల్లా పరిషత్ నాటక పోటీలలో ప్రథమ బహుమతిని గెలుచుకొన్నది. పలుచోట్ల ప్రదర్శింపబడి ప్రేక్షకుల మన్ననలు పొందినది. వీరి అముద్రిత గ్రంథములనేకములున్నవి. వీరికనేక మంది శిష్యులున్నారు. వారిలో శ్రీ బలిజేపల్లి సుధాకరరావు పేర్కొన దగినవారు ఈయన సాంప్రదాయిక కవి. కోరుట్ల కవులతో కలాకాడులతో మిళమిట్లు గొలుపుతున్నది. సాహిత్యానికి "శాంతి సాహితీ సంస్థచేసిన సేవ గణనీయమైనది. అభినవ పోతన శ్రీ వానమామలై వరదాచార్యులవారి పట్టభద్రోత్సవము, మనంగా జరిపే కరీంనగర్ చరిత్రలోనే రికార్డ్ సృష్టించారు.

కొరుట్లకు కాలూకా కేంద్రమైన మెట్‌పల్లి కాలూకాలో అద్భుతమగు రామాయణమునురాసిన శ్రీ తత్వాది కృష్ణశర్మగారు అభినందనీయులు. గణపత రావుపంతులావారు మనస్సు కాంధ్రమహాకవులైన శ్రీ కొరుట్ల శేషావధాని కృష్ణమాచార్యులుగారు ఈ కాలూకాలో సాహితీ చైతన్యమును లేవదీసినారు.

గోదావరీతీరంలోనున్న ధర్మపురి. మంథని గ్రామములో పలువురు పండితులున్నారు. "దత్తపురి రామాయణం" చాల ప్రసిద్ధమైనది దీనిని రచయిత శ్రీ శేషాచలకవి ఇది 1780 ప్రాంతమున రచింపబడినదని ఆంధ్ర గారు వారి పమగ్రాంధ్ర తత్రిత్రయందు తెలిపిరి. ధర్మపురిలో పంస్కృతకవి. శ్రీ కొండె రాజన్నకవి. తరాత తుంద ఇట్ల జనార్దన్ రెడ్డి ఈయన పతనక. శామసుందర్ గుండయ్య మొదలైన వారు ప్రసిద్ధులు. మంథని కాలూకా కేంద్రము. ఇచ్చట "మందన రామాయణము" 1884లో వెలువడింది కర్త శ్రీ ముద్దియకవి వీరేకాక మాజీ ముఖ్య మంత్రి శ్రీ పి వి. నర్సింహారావు గారు ఇక్కడివారే ఈయన బహుభాషాకోవిదుడు విశ్వనాథ సత్యనారాయణ గారు మొదలగు వారిని హైదరాబాదులో ఆదరించారు. పెక్కుగ్రంథములు రచించారు. ఇంకను సిద్ధి రామకృష్ణయ్య వృద్ధులు. మంచి సంప్రదాయకవి. శ్రీమతి రాజమణి సంగర మొదలైన వారెందరో కలరు. ఎడుకాలుకాల కేంద్రమైన కరీంనగర్ స్థానిక కవుల గురించి తెలుసుకొందాము విద్రాణమెవున్న సాహిత్యం స్వాతంత్ర్య అనంతరం మేల్కొన్నదని చెప్పవలెను 1951లో కొన్ని లిఖితమాన పత్రికలతో ప్రారంభమై ప్రారంభ రచయితలకు ప్రోత్సాహపెదికగా నిలిచిన పత్రిక సారస్వత జ్యోతి ఈజిల్లా రచయితల్నెందరినో ఆకర్షించింది. అప్పట్లో ఏ సంస్థ పుస్తక ప్రచురణ చేపట్టలేదు 1967 ప్రాంతంలో యువరచయితలు కొందరు విద్యుల్లత అనే పత్రిక నడిపారు. అ తర్వాత గౌతమి. గర్రెపల్లి సత్యనారాయణరాజుగారి సంపాదకత్వంలో వెలువడింది తర్వాత ప్రతిధ్వని శ్రీ పురాణదగారి సంపాదకత్వాన వెలువడి ఆగింది. విద్యార్థి జ్యోతి. డి. ప్రభాకర్ సంపాదకత్వాన వెలువడి ఆగింది అధ్యాపకజ్యోతి నడుస్తున్నది. వేములవాడనుండి "ఉదయ సాహితి" సంపాదకులు శ్రీ చొప్పదండి మౌళిగారు జగిత్యాలనుండి "సాహితి మిత్రదీప్తి" మొదలైన పత్రికలు సాహితీ చైతన్య ప్రతికలైనవి.

కరీంనగర్ జిల్లా సాహితీ చరిత్రలో శ్రీ జువ్వాడి గౌతమరావుగారు మొదట పేర్కొనవలసినవారు. బొద్దమతానికి బుద్ధుడెంత సేవజేసాడో వీరు కూడా సాహిత్యానికి అంతటిసేవ చేసారు. వారి సేవల్లాఘనీయమైనది. గౌతమ రావుగారు మంచికవి. విశ్వనాథవారికి అప్తులు. వీరి విశ్వనాథవైభవాన్ని ఇటి పలే యువభారతి ప్రచురించింది. సాహితీసేవ చేసినవారిలో శ్రీ గర్రెపల్లి సత్యనారాయణరాజుగారు గణనీయులు. వీరికవితగారెలు తిన్నట్లుగా వుంటుంది. వీరు బహుగ్రంథకర్తలు జాశరథీ నారాయణరెడ్డివంటి మహాకవుల మెప్పును పొందిన కవిరాజు. ఇంకను శ్రీ ముద్దసాని రాంరెడ్డి వీరి కవితముక్కు తిమ్మన. కవితవలె ముద్దు ముద్దుగా వుంటుంది. వీరి రచనలు. పలుపత్రికలలో సువరిచయాలు. వీరి తొలిగ్రంథం సువర్ణవరం వారి జీవిత చరిత్ర. (2) లండన్‌లో ఒకరాత్రి అనువాద నవల. వీరి వ్యగ్రామం పూటూరు. వీరు గోలకొండ పత్రికలో సహాయ సంపాదకులుగాను జిల్లాపార సంబంధ శాఖ దికారిగా పనిచేసి పదివళత్తు నడుము విరిగి శయ్యాతల్పగతులై వున్నారు. ఇంకను ఎలాపదములేని రచనలు చేసిన వారిలో మలయ శ్రీ గారు ఒకరు. ఈయన పేరులోనే కాదు కవితా తీరులోకూడ మలయ పవనం. ఈయన కవిత మకరందమును బోలి మధురమై కరుణశ్రీ పద్యాలవలె. కర్ణ పేయంగా సాగిపోతుంది. పద్యమెంత కమ్మగా చదువుతా. పోగేయావ్వి అంత అందంగా చదవగల ప్రతిభాశాలి మలయశ్రీ వీరు ఆడపాడలపా 1960 నుండి రచనలు సాగిస్తున్నారు. వీరి తొలికృతి పద్యకావ్యం కావ్యమందరి 1968లో అచ్చై వాసమాలలై సోదరుల మన్ననలను పొందినది.

బాపూజీ శతజయంతికి అతని అమృత స్మృతికి. "అమృత మూర్తి" అనే గేయకావ్యాన్ని అంకితమిచ్చారు. తర్వాత కవితావికేతన్ 1978లో "నవీన సత్యాలు" అనే రచన కవితా ముకుకం. "తరంగిణి" అనే కరీంనగర్ కవుల సంకలనం వెలువరించారు. మలయశ్రీ పద్య గద్య వచన నాటక ప్రక్రియలలో సిద్ధహస్తుడు విశ్వనాథ వారిలాగా ఈయన చేవట్టని ప్రక్రియలేదు పట్టింది బంగారం చేయగల దిట్ట. ఆందుకే ఆయన వ్రాసిన "శాంతిపథము" అనే నాటకానికి 1973-74 సంవత్సరములో ఉత్తమ నాటకంగా ఎన్నిక చేయబడి 5000/ రూపాయల అవార్డ్ పొందడమే కాకుండ ఎ. పి. ఇంటర్ మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకంగా నియమకమైనది. ఈనాటకంలో మలయశ్రీ తెలుగుదేశంలో "శాంతి పతకాన్ని ఎగురవేసారు. నాటకాలే కాకుండ బాలసాహిత్యంలోకూడ మలయశ్రీ మంచి కృషి చేసాడని చెప్పవచ్చునను దానికి వారి "రంగుల పిట్టలు" విధర్శనంగా నిలువగలదు. ఈరచనలో ఆయన పిల్లల మనస్సులో పిట్టగూడు కట్టుకొన్నాడు శాంతి పథముతో ఆ పిట్టగూటిలో శాంతి కపోతాన్ని కావు రిమిందాడు. ఈరంగుల పిట్టలన్న గేయాలు బాలసాహిత్యానికే బంగారు కిరణాలు. ఇంకను అముద్రిత రచ నలు చాలవున్నాయి. త్వరలో వెలు వడబోవున్న జానపద గేయ కావ్యం. "పల్లెసీమ" "సంపూర్ణత" అనే నవల. "కలం కలకలలు" వచన కవితలు. దైవరహస్యాలు డాక్టర్ సి. నారాయణరెడ్డి గారిచే అభినందింప బడిన "రాగిశిల" అనే గేయ కావ్యం మొదలైనవి. వీరి రచనలు పలుపత్రికలలోను ఆకాశవాణిద్వారా పాఠక మహాశయులకు సుపరిచితులే ఇన్ని రచనలు చేసిన ఈకవిది కరీంనగర్ జిల్లాలోని చింతల్ గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించి కవితా వ్యవసాయంచేస్తూ అనేక కృతులు సృజిస్తున్న అమృతకవి మలయశ్రీ హైదరాబాదులో యువ భారతికి సభలో వాదులుగాను సిద్ధులుగాను వుంటున్న శ్రీ తిరుమల శ్రీనివాసాచార్యగారిది కరీంనగర్ జిల్లా నారాయణ పురం గ్రామం వీరి కవితా పరిమళాలు సోకని దిశలేలేదు. వీరికవిత "ఇరిగిపోని గంధమై" తెలుగు సాహిత్యానికే అందమైన కందముగా నిలిచింది. వీరి రచనలు పలు పత్రికలలోను ప్రచురింపబడినాయి. వీరు కావ్యగానంచేస్తే అమృత పానంలా వుంటుంది. మంచి గళం అంతకు మించిన కలం. శ్రీ తిరుమలవారి. వీరేకాక శ్రీ వేములవాడ నురమౌళిగారు గుండి కేశవరావుగారు చెప్యాల రామకృష్ణారావుగారు శ్రీ మహ్మదాలి గారు. గుండారెడ్డిపల్లె సిద్ధప్పగారు ప్రసిద్ధ కవులైన శ్రీ కాశీనాథం జగన్నాథంగారు. కొడిమ్యాల స్వామిరెడ్డి గారు. నగునూరు మల్లయ్యగారు. కె. వెంకటరాజుగారు. కొట్ల సత్యనారాయణగారు. చందుపట్ల జనార్దన్ రెడ్డిగారు. తంగెళ్ళపల్లి ముత్తయ్య. కొమ్మెర లింగమూర్తి కరీంనగర్. దుద్దెనపల్లి విశ్వనాథశాస్త్రి హుస్నాబాద్‌లో. కె. గాలిరెడ్డి. జీలకుంట లక్ష్మయ్య. ఎలిగేడ్ వెంకటాద్రి ఎస్. కె. విశ్వ కొత్తపల్లి వేదాంతం రంగాచార్య కమాన్‌పూర్. శ్రీ వానమామలై జగన్నాథాచార్యులు పోతురెడ్డి పేట రామచంద్రశర్మ కొలనూరు జి. మల్లికం. అంతకపేట. అటు మంథెనలో గీటురాయిలాంటికవి. శ్రీ గీట్ల జనార్దన్‌రెడ్డిగారు నూతన చైతన్యంతో సాహితీ క్షేత్రాని సుసంపన్న చేస్తూ వుంటే ఇరుగుపొరుగు జిల్లాలనుండి పుట్టోగరీక్యా పరిగిన కవులు ఉడతా రకిగా అంతో ఇంతో సాహితీ చైతన్యానికి పాటు పడ పడుతున్న వారిలో. "శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు" శ్రీ సంపత్ కుమారాచార్యగారు నవలా రచయిత శ్రీనివాస్ గారు సుధామ. ఆరుట్ల బాషాచార్య. శ్రీమతి వేదమతీదేవి. శ్రీమతి పద్మారంగా కళా రచయిత కాడిగిరి పోతరాజు. కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన శ్రీ మూలకొండయ్య మొదలైనవారు అభినందనీయులు. ఇలా కరీంనగర్ జిల్లా సాహితీ వికాసం దిన దిన ప్రవర్ధమానమై మూడు పువ్వులారు కాయలుగా ఆంధ్ర దేశానికి ఆదర్శ ప్రాయమై అలరారుతున్నది.

(అయిపోయింది)

రు.1.50 అదా

ఒకేసారి మీరు రెండు 400 గ్రాముల గ్లాక్సోస్-డి ప్యాక్‌లు కొన్నప్పుడు.

గ్లాక్సోస్-డి నిమ్మపళ్లో మీ ఆలనపాలన చూసుకుంటేపి, పరాకాష్ఠగా ఉండేలా చేసే శక్తిని యిస్తుంది. ఇవాళే రెండు, 400 గ్రాముల గ్లాక్సోస్-డి ప్యాకెట్

కుష్ఠురోగ నివారణకో పాయాలు

(గతవారం తరువాయి)

కుష్ఠువు రోగులకు చేతికి కాళ్లకు మొదలకు వాటికి ఇంద్రియజ్ఞానాన్ని చెప్పే కరములకు అవ్యాది సోకి కాపు, పేడిమి, వల్లదనం, రాపిడి మొదలగు వాటిని తెలుసుకునే శక్తి నశించి పోతుంది. ఇటువంటి వారు ప్రపంచంలో లక్షలాదిమందికలరు. ఇది బాలా బాధాకరమైన విషయం.

కుష్ఠు రోగముగల చిన్నపిల్లలు తమంతటే ఆటగాండ్రితో బాలామోజుగా తమ చేతులో ప్రవరిస్తారు. వీరు తమ చేత్రిప్రేక్షపై సుటిగా ముట్టను గ్రుచ్చి ప్రవరిస్తారు. మిగతా వారిని ఎవిధంగా చేయమని సవాల్ కూడా చేస్తారు. దానితర్వాత ప్రేక్షి చిన్న గాయమై అని వాటిని పోగొట్టుకుంటారు. అలాగే కాపీ, టీ మరియు ఇతరములైన వేడి పానీయములు త్రాగు ఈ రోగులు వేడిగావున్న గ్లాసులను అది ఎంత వేడిగా వున్నా సరే దాన్ని మామూలుగా పట్టుకొని కాపీగ్లాసులను పెదాలకు అన్పుతారు అది వేడిగా వుందని పెదాలు అన్పుడు చెబుకాయి (పెదాలకు స్పర్శజ్ఞానం కుష్ఠువునందుసామాన్యంగా వుంటుంది ఈ లాగానే చేత్రిప్రేక్షకు బొబ్బలు వస్తాయి. కాని నొప్పిలేని కారణంగా రోగులు అది గమనించరు. అతర్వాత ఆ బొబ్బలను చూచినా నొప్పిలేని కారణంగా వాటికి తగిన విశ్రాంతి చికిత్త చేయరు. అందులన వాటికి చీము పట్టి క్రుళ్లి చేతి ప్రేక్షలు రాలి పోవును. ఎవరైనా ఈ రోగుల్ని పీచేతి ప్రేక్షలు ఎలా పోయాయి అని ప్రశ్నిస్తుంటే నాచేతి ప్రేక్షలు తినివేసిందే అని సమాధానం చెబుతారు. కాని అది నిజంకాదు. విజ్ఞమంటే తుష్ణు వ్యాధి స్పర్శను తెలుసుకునే శక్తిని నిశింపజేసింది. దానికితగిన జాగ్రత్త తీసుకోనని కారణంగాఅని పోయినవి.

పైగా వీరు తమ చేతుల్ని పని ముట్టపలె వుపయోగిస్తారు. అందువల్ల వాళ్ల చేతులు ఎంత బలంగా వుపయోగిస్తున్నారో వారి చేతులు పొందే స్థితి వారికి తెలియదు. క్రమేపీవారి చేతులు పగలడం, కాలడం లేక దెబ్బలు తగలడం జరుగుతుంది అయినప్పటికీ వారు వారిచేతులకు మామూలు మనుషులు యిచ్చేవిశ్రాంతి నివ్వకుండా వాటిని వాడుతూనే వుంటారు. కారణం వారికి నొప్పి తెలియకపోవడమే ఎందుకంటే మానవుడు తన ఉపయోగ్యసరాలకు ఏదో ఒక పని చేయడక తప్పదుగా మరి ఉదాహరణకు కృషిలరిత్యా కొందరి గురించి చూద్దాం:-బట్టలను ఇస్త్రీ చేసే ఇనుప పెట్టె ఒక్కొక్కప్పుడు అతివేడిగా అయి దానికి వుండు పిడి కూడా బాలా వేడెక్కి వుంటుంది. దానిని వుపయోగించి రోగి ఆ పేడిని తెలుసు కోనలేక చేయిని కాల్చుకుంటాడు. బట్టలను కుట్టు దర్జీ కొన్ని సమయాల్లో ఇతరులతో మాట్లాడుతూ ఆ జాగ్రతగా వుండుటవలన కుట్టు మిషన్ మీద తన చేతి ఇవలనుండి అవతలకు వస్తుంది. కాని అతను ఏమాత్రం బాధపడు అనుమించక బల్ల మీద ఆ గాయముద్వారా వచ్చినరక్తాన్ని చూసి ఆశ్చర్యపోతాడు ఈ రకి మెక్కడి దవిగ రోజూ వంటచేసే వాళ్లు తమ చేతుల్ని కాల్చుకోకుండా వుండడం కద్దు అడవిలోనికి కట్టెలకు పోయే మనిషి తనచేతికి దెబ్బలు తగలకుండా వుండడం కష్టం. వ్యవసాయంచేయు రైతు తన చేతులో గడ్డ పలుగును నాడునవుడు దానిని అతిగట్టిగా పట్టుకొని "ఎందుకంటే అతనికి స్పర్శ లేదుకనుక" పని చేస్తాడు అతర్వాత చేతికి బొబ్బలు వస్తాయి. అలాగే కుమ్మరి పడ్డుగి కంసాలి మొదలగు వారందరు ఏదోరూపంలో గాయాలకో లేక కాల్చుటకో గురవుతుంటారు. మరియు సిగరెట్, బీడీ, చుట్టలు కాల్చువారు వాటిని చివర వరకూ కాల్చుతూనే వుంటారు. అనగా వాటి వేడి వేళ్లకు తగిలి అవ్వా అనే పరిస్థితి ఎదురుకుంటే వాళ్లు వాటి వేడి చేతిలో గుర్తించలేరు.

"స్పర్శలేదు కాబట్టి" అతిదాంత ఎప్పుడో చూచారు వారి చేత్రిప్రేక్షకు పక్కన బొబ్బలు ఇటువంటివి చాలా సందర్భాలలోనుండి కలవు. ఎందుకంటే స్పర్శజ్ఞానాన్ని కోల్పోయిన చేతులు దాదాపు గ్రుడ్డి చేతులు అనవచ్చు సాధారణంగా ప్రతివారు ఏదో ఒక పని చేయడం మూలాన ఏదో ఒక్క రకమయిన దెబ్బలకో లేక కాల్చుటకో గురి తప్పకుండా కావలసి వస్తుంది. కాని మనకు తగినంత తెచ్చిన స్పర్శజ్ఞానం మూలాన దెబ్బ తగిలిన భాగానికి అది వారిగా నయమగు వరకు తగినవిశ్రాంతివిస్తాము అందులన ఎంతి వారికి దీనివలన ఏ నష్టం జరుగదు. కాని బాధాజ్ఞానాన్ని కోల్పోయిన కుష్ఠు రోగులు తగిలిన లేక కాల్చులకు గురయిన భాగాలకు విశ్రాంతివ్వక వాటిని దాదాపు పనిముట్లవలె వాడుతారు. అందువలన దెబ్బలు తగిలిన భాగాలు మాటి మాటికి దెబ్బలకు కాల్చులకు గురవుతూ చీము పట్టి క్రుళ్లిరోగిని ఏకారణ్యానికి దయనీయమైన నిస్సహాయ స్థితికి తీసుకొని వస్తాయి. అతర్వాత వీరు సమాజానికి ఒక పెద్ద సమస్యగా మారుతారు.

చేతి ప్రేక్షల పొడయిపోవడానికి అశ్రద్ధ కాని సరుగు కుష్ఠు వ్యాధి కాదు. కుష్ఠువు వాళ్లకుండు స్పర్శను నాశనం చేస్తుంది. ఈ విషయం క్షుణంగా ఎప్పుడైతే రోగులు తెలుసుకుంటారో అప్పుడు వాళ్ల చేతులను చేత్రిప్రేక్షను కాపాడడం నేర్చుకోనవచ్చు.

చేతులు కాపాడుకొనే మార్గాలు

వేడి వస్తువులను పట్టుకొనుటవలన చేతులు బొబ్బలకు గురికావచ్చు లేక దెబ్బలు తగలడం మూలాన చేతులు పాడవచ్చు. దీనిని గురించి అతి జాగ్రతగా ఆలోచిస్తే కాల్చులు మరియు దెబ్బల నుండి మన తుండు బాధాజ్ఞానం మనల్ని ఏ విధంగా కాపాడుతుందో తెలుస్తుంది. ఆశ్చర్యం కదూ! వేడి కాపీ గ్లాసును తాకిన వెంటనే అది బాలా వేడిగా వుందని మనకు తెలుస్తుంది. అది చల్లారు వరకు ఆగి వుంటాము. ఒక వేళ చేతికి ఆ స్పర్శజ్ఞానం లేకపోతే కాపీ గ్లాసును తీసుకొని త్రాగేందుకు పెదాల వద్ద పెట్టుకొని అప్పుడు అది బాలా వేడిగా వుందని గుర్తిస్తాము. అప్పటికి చేతులకు పొక్కులు రావచ్చును. అలాగే ప్రతి రోగి విషయంలో. "స్పర్శజ్ఞానాన్ని కోల్పోయిన వాళ్లి"

ఈ కాలిన బొబ్బలవలన కలుగు ప్రమాదమును తెలుసుకుంటేముందుగా జాగ్రత్త పడడం అంత పెద్ద కష్టం కాదు. ముఖ్యంగా కాపీ త్రాగు రోగులకు కాపీ త్రాగడానికి (ఇన్స్‌లేటెడ్ టంబ్లర్) ఇది ఒకరకమైన ప్లాస్టిక్ గ్లాసు ఇది ప్లాస్టువలె సుండుసు. దీనితో కాపీ తాగిన యెడల చేతులకు వేడి తగులదు. అది ఎంత వేడిగా వుందో పెదాలకు తెలుస్తుంది అప్పుడు హాయిగా వారికి వీలయిన వేడితో త్రాగవచ్చు. ఈ ఇన్స్‌లేటెడ్ గ్లాసు బజారులో దొరుకును. ఒక వేళ దీనిని రోగి కొనలేని యెడల కట్టెలో చేసిన పిడిని గ్లాసుకు తగిలించి త్రాగవలెను. లేదా సందమయిన గుడ్డలో గ్లాసును పట్టుకొని కాపీ త్రాగవలయును. అప్పుడు వేడి చేతులకు పోకదు. (కాని రోగి త్రాగే కాపీ సదా వేడిగా వుండుందనే నగ్నసత్యాన్ని మరువరాదు). ఇక పొగ త్రాగు రోగులు స్పర్శజ్ఞానాన్ని కోల్పోయిన యెడల వారు వెంటనే పొగ త్రాగడం మానివేయాలి. మానలేని యెడల పొగత్రాగడానికి సిగరెట్ హోల్డరును వాడవలెను. అలాగే వంటచేసి చేయువారు కట్టెలను నిప్పులను వుపయోగించు సమయాల్లో చెక్క పిడిగల పొడుగాటి పటకారును ఉపయోగించాలి. వేడి పాత్రలని పట్టుకోవలసినప్పుడు బాగా దళపరి పనిగుడ్డతో జాగ్రతగా పట్టుకోవలెను. పొయ్యి మీద వుడికే పదార్థాలను కలియపెట్టవలసి వస్తే దానికి తెడ్డును (క్రర చెంచాలు) వాడుకోవాలి. నిప్పులు దగ్గరగా కూర్చోటం లేదా నిల్చోటం చేయరాదు. అప్పుడే చేతులు అపాయం నుండి క్షేమంగా వుంటాయి. ఈ రకమయిన జాగ్రతను విడిగా ఒక అలవాటుగా వృద్ధి చేసుకోవాలి. ఇస్త్రీ చేయువారు ఇస్త్రి పెట్టెకుండే పక్క పిడిని కొంచెం పొడుగా వుండే ఉట్లు అమర్చుకోవాలి దానివల్ల పిడి చేతికి తగిలే అవకాశం తగ్గిపోతుంది కట్టెలు తెచ్చే వారు స్పర్శజ్ఞానం లేని ఎడల వారి చేతులకు ఊడు దారంతో అల్లిన రొడుగులను వాడాలి (గ్లోవ్) ఇవి గడుకూగా సుండు కట్టెలవలన చేతులకు తగులు చిన్న చిన్న గాయాలు సుండి కాపాడతాయి. వ్యవసాయం చేయు రైతులు గడ్డలగు తలికపారి మొదలగు వ్యవసాయ పరికరాలను వాడుతుంటారు. వారు వాటిని పట్టుకొనే స్థలమందు రబ్బరును అతికించాలి. అది మెత్తగా వుండి పరికరములతో పని చేయునప్పుడు రాపిడి సంబంధమైన దెబ్బలను రాకుండా కాపాడును. అలాగే కమ్మరి, వడ్రంగి మొదలగు వారందరూ వారి వారి పని ముట్టులకు పై చెప్పిన విధంగా ఎమ్. సి. ఆర్ అనే రబ్బరు అతికించిన యెడల వారి చేతుల్నివారు కాపాడుకోగలరు. అలాగే స్పర్శజ్ఞానాన్ని కోల్పోయిన ఈ రోగులు వారి చేతుల్ని కొన్నికొన్ని సమయాల్లో బాలా బలంగా ఉపయోగిస్తారు. ఉదాహరణకు సమ్మెతో ఇనుముపై కొట్టవలసి వస్తే మామూలుగా స్పర్శజ్ఞానం కలవారు కొద్ది బలంతో (అనగా ఎంత బలం ఉపయోగిస్తే చేతులకు బాధ లేకుండా వుండునో అంత బలంగా కొట్టుదురు) అదే చేతుల్లో స్పర్శలేని రోగి సమ్మెటను అతిబలంగా పట్టుకొని ఇనుముపై గట్టిగా కొట్టును. ఎందుకంటే అతనికి బాధ తెలియదు కాని అతని చేతుల మీద బొబ్బలు రావచ్చు లేదా చేతి వేళ్ల యొక్క చిన్న చిన్న ఎముకలు విరిగి కూడా పోవచ్చు. కాబట్టి ఈ రోగులు యిటువంటి మోరటు పనులు అతి సునాయసంగా చేయుదురు. కాని వారి చేతులు పాడయిపోతున్న సంగతి తెలుసుకోడానికి నిర్ధారణ ఏదాది కేడాదికి ప్రేళ్ల కొనలు మొద్దుబారి గట్టిగా అయిపోతాయి. వీటిని మోటుపనులకు పూనుకోకుండా వుండడంవల్ల ఉరికట్టవచ్చు. అలాగే సమ్మెటను జేతినుండి జారి పోకుండా తేలికగా పట్టుకుంటూ వాడాలి. దానికి ఎంత శక్తి అవసరమో అంతే శక్తిని ఉపయోగించాలి. దీనికి అంతటికీ తగిన శిక్షణ అవసరం. ఒక్కసారి ఈ సంగతి క్షున్నంగా అర్థమయ్యేటట్లు తెలుసుకున్నట్లయితే అనువు పెట్టలేని బలాన్ని గురించి చేతులను నష్టపడకుండా రక్షించుకోవచ్చు.

కొన్ని సందర్భాల్లో కుష్ఠువు చేతులకు కూడా వ్యాపించవచ్చు. ఒక్కొక్కప్పుడు కుష్ఠువు యొక్క విపరీత పరిణామంలో జ్వరం వచ్చి శ్రేళ్ళు వుబ్బును. ప్రేళ్ల ఎముకలు మెత్తపడును. విపరీతమైన పోటువచ్చును. అలాంటప్పుడు వెంటనే తగిన వైద్య చికిత్త బొక చికిత్త చేయించిన యెడల ఈ స్థితి ఉపశమించి తిరిగి యదాస్థితికి రావచ్చు. తర్వాత కొంత మందికి అరచేతిలోని కండరాలు చైతన్య రహితమైనందు వల్ల అర చేతులు వికృతమైతాయి. చేయి ఎక్కి కాలు వలె (క్లా హాండ్) మారును. (వీటి నివారిణ శస్త్ర చికిత్త ద్వారా చేయవచ్చు) కాని అలాంటి చేతుల్ని అలా వదిలివేస్తే అవి వంగివుండి గట్టిపడి పోతాయి. ఇలా జరిగినుక పోకుండా నివారించవచ్చు. కొంత మంది రోగులు వారి వారి పనులను బాగా వదులుకుంటారు. కారణమేమంటే వారి చేతులు మామూలుగా వుండవు! లేదా బలహీనతగా భావిస్తారు. ఇట్టి వికృత స్థితులలో చేతులను ఉపయోగించకుండా వదిలివేస్తారు. చేతులను రోజు ఉపయోగించకపోతే చేతి ప్రేళ్ల కీళ్ళు గాటి యొక్క మృదుత్వాన్ని కోల్పోతాయి. మరియు బిగుసుక పోతాయి. ఇట్టి వారు ప్రతి రోజు చేతులకు తగిన వ్యాయామం చేయవలెను. దీనికోసరం ప్రతి రోజు వైద్యశాలకు పోనవసరం లేదు. ఫేరుకనగానూనె కాని కొబ్బరి నూనెను గాని చేతులకు కొ నిమిషాలు రుద్ది ప్రేళ్లను మెల్లగా లాగి నిటారుగా వుంచాలి తర్వాత చేతికణువుల సాయంతో ప్రేళ్లను కదిలించి అభ్యాసము చేయాలి. ఇలా చేస్తే ప్రేళ్ళు బిగుసుకు పోకుండా నివారించవచ్చు. తర్వాత శస్త్ర చికిత్త నుల కము.

పాదాలమీద శ్రద్ధవహించుట

మానవునికి చేతులెంతముఖ్యమోపాదాలకూడాఅలాగే బాలాముఖ్యం. ప్రకృతి సిద్ధంగా పాదాలు మనశరీరయొక్క బరువును మోయుటకు సృష్టింపబడినవి కావున పాదంయొక్క చర్మం దృఢంగాను, రబ్బరులా కొంచెం సాగేదిగాను, గట్టిగాను, బరువును మోయుటకు అనుగుణంగానూ వుండును. కుష్ఠువు నందు పాదాలకు సరవరాఅయ్యే నరాలకు తగలబ్బుపోకుటవలన తగరోగులు బాధ, వత్తిడి, పేడి బల్లదనము మొదలగు వాటిని తెలిసికొనే శక్తినికోల్పోతారు. మామూలుగా నడక లేక పరిగెత్తడంలో కలిగే ఒత్తిడిని తరించి ఏదైనా పాదాలకు దెబ్బతగిలినయెడల తగిన విశ్రాంతనిస్తాము. కాని స్పర్శజ్ఞానాన్ని కోల్పోయిన ఈ రోగులు వారిపాదాలకు దెబ్బతగిలిన, ముక్కుగుచ్చుకొన్న, బొబ్బలువచ్చిన, లేక ఏదైనా సూదిగా నుండురాయి పాదానికిగుచ్చుకొన్న లేక గాజుముక్కలు గుచ్చుకొన్నా పేసవికాలమందు కాలే రోడ్లమీదనడచినవనూ వారు వారిపాదాలకు విశ్రాంతినివ్వరు. పరిగెడ్తూ ఆలాగే నడుస్తుంటారు. వారికి తెలియదు కనుక అంతేకాకుండాపాదాలకు స్పర్శ లేనందున వారు నడిచే దుప్పుడు పాదాల ఎంగళకి నునుపైగించి అరుగుదలని అనుగుణ పేయాలో వీరు గ్రహించక ఒక వస్తువునివిసి వేసినట్లు వారి పాదాలపై పెద్దపెద్ద అంగులతో నడుస్తారు. ఆ స్పర్శ లేని పాదాలతో భూమిమీద నాకునపుడు కలిగిన యాంత్రిక బలము మొత్తం పాదాలలోని లోపలి చిన్నచిన్నకణాలు లేక చిన్నచిన్నఅస్థికణాలు నశిస్తాయి తరువాత అవి పుండురూపంలో బయటికి వస్తాయి. ఈవిధంగా కలుగు పుండ్లనే ట్రాపిక్ అల్సర్ అంటారు. కాని నొప్పితెలియనికారణంగా పాదాలలోని పుండ్లను లెక్కచేయకుండా అలాగే నడుస్తుంటారు. అలా నడిచిన యెడల పుండుమానడం బాలాకష్టం తత్లోపల అది కృళ్ళిపోవడంలోని లోపలి భాగాలకుకూడా వ్యాపిస్తుంది. ఆ తర్వాత ఆ పుండు ఏదోవిధంగా నయమయినా అది ఒక గట్టివస్తువుతో నూనిపోవును. ఈ వస్తువుపై నుండు తర్మము సలుపగాను ఆరోగ్యంగాను వుండును నడుచునపుడు, పరుగెత్తినపుడు శరీరంయొక్క బరువును మోయుటకు అనుకూలంగా వుండక పాదం క్రింద అది ఒకరాయివలెనుండి నురలా పాదంలో పుండు అయ్యేందుకు కారణభూతం అవుతుంది. ఆ వస్తువు ఏర్పడకముందు సునాయసంగా 10 మైళ్ళవరకు నడవగలిగిన పాదాలు వస్తువు ఏర్పడ్డతర్వాత2లేక 3 మైళ్ళు నడవగానే ఆ వస్తువు పైన క్రొత్తగా ఏర్పడ్డఆరోగ్యకరమయిన పలుచటి తర్మం వగిలి. చిట్లిపోయి పేరాక్రొత్తవుండు ఏర్పడును, ఈ సారి ఏర్పడినే వుండు మొదటి దాని కన్నా లోతుగాపోయి ఎముకలకుకూడా ప్రాకవచ్చును. అదేవిధంగా పాదంలోని కొంతభాగాన్ని నాశనం చేస్తాయి. ఇప్పుడు ఒక ముఖ్యవిషయం వీరుంటే మానవుని పాదంలోని పూర్తిభాగం భూమిమీద మోసుకు. పాదంలోని లోపలిభాగాలు ఎత్తుగావుండి భూమిని తాకదు. కావున పాదంలో 3/4వంతు భాగం మాత్రమే భూమిని తాకుతూ శరీరంయొక్క బరువును మోయును. రెండవసారి ఏర్పడిన పుండు మానగానే మొదటిసారి పాదంలోని బరువు మోయుభాగం యొక్క వైశాల్యం తగ్గిపోవును. అనగా వుదాహరణకు ఒక మనిషి 100పౌండ్లబరువు కలిగియున్న యెడల పాదంలోని బరువును మోయు స్థలం 10 చ. అంగుళాలు కలిగి యున్న యెడల ఒక్కొక్క చ. అంగుళపువర్తం 10 పౌనుల బరువును మోయవలసి వస్తుంది. కాని పుండు పైన చెప్పిన విధంగా కుష్ఠురోగుల పాదాలందు ఏర్పడి ప్రతిసారి అని మానేటప్పుడు పాదంలోని బరువు మోయుస్థలం వైశాల్యం తగ్గినపుడు తక్కువగానున్న బరువు మోయు తర్మం మీద అధికంగా బరువుపడి మరలా పుండు అయ్యేందుకు వీలు ఏర్పడుతుంది.

కావున మొట్టమొదటి వ్రణానికి తగిన చికిత్త తీసుకోకపోతే పాదంలో మరలామరలా పుండ్లుఏర్పడి పాదాలు నడకకు పనియోగ పడనివిగా మారి కొన్ని కొన్ని సమయాల్లో పాదంలోని చిన్న చిన్న ఎముకలుకూడా కృళ్ళి రాలిపోవును. తత్ఫలితంగా ఈ సంగతులను మంచిగా అర్థంచేసుకుంటే పాదాలయొక్క సక్రమమైన వుపయోగాన్ని గూర్చి శ్రద్ధవహిస్తాడు.

కావున కుష్ఠురోగి ఎప్పుడైతే మొదట కాలిలో పుండువచ్చిన యెడల వెంటనే విశ్రాంతిగా పడుకోవాలి. జ్వరంగా కట్టుకట్టవలెను. తగిన వైద్యులతో తీసికున్నట్లయిన అ పుండు వీలయినంత చిన్న సుత్త ఏర్పడి వెంటనే నయమవుతుంది అని వెంటనే పాదరక్షలు వాడవలెను. రోగి నడిచే దూరాన్ని వీలైనంత పరిమితం చేయడం చాలా అవసరం. మరకలు వెంటవచ్చుంటారాకుండా పాదాలను పేకలు. సాదిగావుండు రక్షగాజు వెంకటు మొదలగువాటి నుండి ప్రమాదం రాకుండా హాయిగా జీవించవచ్చు. ఇక పోతే స్పర్శజ్ఞానాన్ని కోల్పోయిన పాదాలకు ఒక ప్రత్యేకమైన పాదరక్షలు అవసరం అనిఅయా పాదాల స్వరూపాన్నిబట్టి లేక ఏదైనా వికారత్వం వున్నయెడల దానికి తగినట్టుగా పాదరక్షల్ని చేయించుకోవాలి. ప్రమాదం ఎస్. పి. ఆర్. తో పాదరక్షల్ని చేసున్నాడు. ఇందుకుముఖ్యంగా పాదరక్షలకు సరిక్కమైన పేకలు వాడికుండా చేయాలి.

స్పర్శజ్ఞానాన్ని పాదాలలో కోల్పోయినవారు చిన్నచిన్న అడుగులతో తక్కువదూరం తగిన పాదరక్షలతో నడుస్తూ ప్రతిరోజు తమ పాదాల్ని పరీక్షిస్తూ ఒకవేళ ఏమాత్రం చిన్న దెబ్బ తగిలినా పాదాలకు విశ్రాంతిని ఇస్తుంటే వారు జీవితాంతం హాయిగా కాలం వెళ్ళబుచ్చవచ్చు.

విజ్ఞాన విశేషాలు

అటిగాళ్ల దెబ్బలు మాన్పే 'శీతకట్టు'

ఆటలాడేటప్పుడు క్రీడాకారులకు అరకు దెబ్బలు తగులుతుంటాయి. ఈ దెబ్బలు, గాయాలు కాకుండా చేయటం కీలంలో నొప్పి పోగొట్టటం ఎట్లా? ప్రిన్స్‌టన్ (న్యూజెర్సీ)లోని క్రియోమెడ్ డివైసెస్ ఇన్‌కార్పొరేటెడ్ అనే సంస్థ ఇందుకోసం ఒక కొత్త చికిత్తను రూపొందించింది. దీన్ని 'క్రియోపాగ్' చికిత్త అంటారు. దెబ్బతగిలినచోట 'శీతకట్టు' (క్రొత్త కంప్రెస్) కడతారు. ఈ కట్టు వెంటనే నొప్పి తగ్గిస్తుంది. గాయం మాన్పుతుంది. ఈ శీతకట్టు 36 డిగ్రీల ఫారెన్‌హైట్ ఉష్ణోగ్రతలో కడతారు. ఇందువల్ల మంచుకొరకుడు ప్రమాదం ఉండదు.

ఈ శీతకట్టు ఉష్ణోగ్రతను బాడీలో తగినంత పీడనంక్రింద ఉంచుతారు. ఈ చికిత్త ఒత్తిడివల్ల దెబ్బ తగిలినచోట బావురాదు గాయం ఏర్పడదు. పోర్టబుల్‌కిట్‌లో దీన్ని సరవరా చేస్తారు. ఆ కిట్‌లో ప్యాక్టరీలో తగిలే దెబ్బల ప్రదమ చికిత్తకు ఈ శీతకట్టు బాగాఉపయోగపడుతుంది.

కరెంటు తీగెలు

అగ్నిప్రమాదాలలో కరెంటుతీగెలు కాలిపోకుండాచేసే ఒక కొత్తరకం పేపును అమెరికాలో కనిపెట్టారు. దీనిపేరు "పైర్-ప్లెక్స్" దీనికి పేడి తగిలితే ఇది విస్తరణచెంది ఉబ్బుతుంది. అందువల్ల లోపలి తీగెకు వేడితగలదు ప్రేట్లు తగలబడినట్లయితే అక్కడి తీగెలు అరనిముషం లోనే పూర్తిగా కాలిపోతాయి కాని తీగెలకు 'పైర్-ప్లెక్స్' తొడిగినట్లయితే మూడు నాలుగు నిముషాలనరకు ఎలాంటి ప్రమాదం ఉండదు ఇలాంటి ప్రమాదాలలో 1600 మొదలు 2300 ఫారెన్‌హైట్ డిగ్రీలవరకు వేడిజనించినా ఈ తొడుగు కాపాడగలదు.

"పైర్-ప్లెక్స్"ను రకరకాల కండక్టర్లు పదార్థాలకు పట్టవచ్చు.

రంగుల కాంబినేషన్ తెలిపే సాధనం

అద్దకం పనిచేసే వారికి రంగుల కాంబినేషన్ గురించి సరైన సూచనలు చేయగల ఒక సరికొత్త ఎలెక్ట్రానిక్ సాధనాన్ని అమెరికాలో తయారు చేసి అమ్ముతున్నారు. దీని పేరు 'ఫోటోమేచ్' తేలికరంగుల ముదురు రంగుల కాంబినేషన్లను కూడా ఇది తెలుపగలదు. న్యూయార్క్‌లోని ఫోటోమేకర్ కార్పొరేషన్ అనేసంస్థ దీనిని తయారు చేసింది.

రంగుల కాంబినేషన్ తప్పు అయితే ఒక ఎర్రదీపం వెలుగుతుంది సరిపోతే పచ్చలైట్ వెలుగుతుంది. ఆ విధంగా ఇది ఏయేరంగుల కాంబినేషన్ సరిగా ఉంటుందో తెలుపగలదు అద్దకంలో పొరపాట్లు నష్టాలు జరుగకుండా కొనాదార్లనుంచి ఫిర్యాదులు రాకుండా అద్దకాలు వేయడంలో ఇది తోడ్పడుతుంది.

మరణిస్తేనా

ఎత్తయిన భవనాలలో మహాత్ములు పనులు చేయటానికి ఇకముందు మామూలు విద్యుత్ నిచ్చెనలు పారకట్టు (స్కైఫోల్డింగ్) వంటిబాటి అవసరం ఉండదు ఇందుకోసం "సిలర్స్ మ్యాన్ లిఫ్ట్"అనే ఒక కొత్తరకం మనిషిని తయారు చేశారు 36 అడుగుల ఎత్తు వరకు దీన్ని ఉపయోగించవచ్చు ఒకే విడత పలువురు పనివాళ్ళను ఒకటున్నదాకా సామాన్లను ఇదిపైకి ఎత్తగలదు.

ఒక చిన్నమోటారు సహాయంతో ఇదినడిపేస్తుంది. పెట్రోలు, డీజిల్ ద్రవవాయువు బ్యాటరీలంటి దీనితో నైనా ఈ మోటారు పనిచేస్తుంది ఈ నిచ్చెన స్లాట్‌ఫార్మని ఒక్కడునే పనిచేయించవచ్చు పైకి లేవటం క్రిందికి దింపటం వెనక్కు ముందుకు ప్రక్కలకి నడపటం కోరిన విధంగా దీన్ని పనిచేయించవచ్చు ఇంట్లో బయటా కూడా ఇది పనిచేస్తుంది. ఎక్కడికిబడితే అక్కడికి తీసుకపోవచ్చు.

కొత్త ప్లాస్టిక్ సర్జరీ

దేహంలోని కండరాలు, బయటి నుంచి ప్రవేశపెట్టే కొత్తకండరాలను ఎదిరించి పోరాడే అవకాశాలను శస్త్రచికిత్తకు అవరోధం అవుతున్నది క్రియలను నిరోధించి నట్లే దేహం ఈ కొత్త కండర సముదాయాన్ని కూడా ప్రతిఘటించి తిరస్కరిస్తుంది. తర్మాన్ని అతికించే శస్త్ర చికిత్త (ప్లాస్టిక్ సర్జరీ)కు ఇప్పుడు ఈ ఆపకోదం లేకుండా ఉండే పద్ధతిని వాషింగ్టన్‌లోని జార్జిటౌన్ యూనివర్సిటీ పరిశోధకులు కనుగొన్నారు. మొదట దానంచేసే వ్యక్తి తర్మాన్ని నాలుగునుంచి ఆరు వారాల వరకు టిష్యూకల్చర్‌లో ఉంచుతారు. అటుతరువాత రోగి తర్మంమీద దీనిని అతికిస్తారు. ఈ పద్ధతి ప్రకారం చేసినప్పుడు పెన పేర్కొన్న అవరోధం తొలగి శస్త్ర చికిత్త విజయవంతమైంది.

ఒక జాతి జీవకణాలనుంచి వేరొక జీవకణాలను కూడా ప్రవేశపెట్టటంలో ఈ శస్త్రచికిత్తను విజయవంతంగా చేయగలిగారు. డాక్టరు నిలియమ్‌టి సమర్లిన్ ఉదాహరణకు పంది తర్మాన్ని గినీపిగ్ తర్మాన్ని, మనిషి తర్మాన్ని ఎలుకలకు అతికింద గలిగారట ఎలుకల దేహంగాలపైనే తన ఈ కొత్త పద్ధతి ప్రయోగించి డాక్టర్ సమర్లిన్ పరిశోధనలు కొనసాగిస్తున్నారు. అయితే ఈ పద్ధతి ద్వారా మానవదేహంలోని అంగాలపైన కూడా ప్రయోగాలనుచేసే నుండు ఇంకా చాలా పరిశోధనలను జరుపవలసి ఉన్నది.

బరువెక్కడంవల్ల స్త్రీలకు నష్టాలు

అతిస్థూల కాయులైన స్త్రీలకు వారి పెరిగిపోతున్న శరీరమే అనారోగ్యానికి ముఖ్యకారణం శరీరమే తగ్గించుకోటానికి ఇప్పుడు స్త్రీలు శస్త్రచికిత్త చేయించుకుంటున్నారు. ఇట్లా శస్త్రచికిత్త చేయించుకొని ఆరోగ్యవంతులైన ఆడవారి ఆహారపు అలవాట్లు, తిండి అభిరుచులు పూర్తిగా మారిపోయాయట.

ఈ విధంగా అపరేషన్ చేయించుకొన్న స్త్రీలు తక్కువగా ఆహారం సేవిస్తున్నారని లాస్‌ఏంజలెస్ (కాలిఫోర్నియా) హార్బర్ జనరల్ ఆస్పత్రిలోని ఒక వైద్యబృందంవారు తమ నివేదికలో పేర్కొన్నారు వారికి తీపి పిండి, పదార్థాలమీద సోడా పానీయంట సాసీయాలమీద ఇదివరకుండే మక్కువపోయి ఇప్పుడు వాటి పై వినుభత కలిగిందట వీటికి బదులుగా క్రొవ్వు పదార్థాలు తక్కువగాఉండే వంటు, సలాడ్లు వీటిమీద మోజు చూపిస్తున్నారు.

30పౌన్లమీంచి బరువుగల 18 నుండి 25సంవత్సరాలమధ్య వయసుగల స్త్రీలపై జరిపిన శస్త్రచికిత్తల ద్వారా ఈ ఫలితాలు లభించాయి ఈ శస్త్రచికిత్త అనంతరం తిన్నతిండి అంతా దేహంలో ఇమడదు క్రొవ్వుగా మారదు శస్త్రచికిత్త చేయించుకొన్న ఒక సంవత్సరం తరువాత వీరు తమ వెనుకటి బరువులో సగానికి తగ్గిపోయారట.

వాడిన పూల తీగె

(శివ పేజీ తరువాయి)

నువ్విప్పుడు పూర్ణారోగ్యం పొందావు. అందుకే ఈనాడు చెప్తున్నాను! నేను వివాహితుడిని! పవిత్రమైన కర్తవ్యంతో. ఇంకా నిజం చెప్పాలంటే, నీమీద కలిగిన ఒక ప్రత్యేక అభిమానంతో నిన్ను ప్రేమగాచూసుకున్నాను పార్వతీ! నా పాప శాంతికి ఏదైనా జబ్బుచేస్తే, నేనింతే బాధపడేవాడిని పార్వతీ! నిన్ను చూస్తుంటే, నాపాపే ఎదిగిన పార్వతిలా ఇనిపించేది, నువ్వు జీవితంలో సుఖపడాలని, కలకాలం ఆరోగ్యంతో సుఖంగా బ్రతకాలని ఆశిస్తాను! నీజీవితంలో నానుండి ఏసహాయం కావాల్సినా నేను సిద్ధంగా వుంటాను. ఆ సంగతి మరచిపోకు పార్వతీ! చీకట్లో, బరువుగా ఎల్కిందా డాక్టర్! (కంఠస్వరం!

"చీకటి పడింది! వస్తాను! లేచి నిలబడ్డ పార్వతినిచూస్తూ" అదేమిటి! ఈరోజునా ఇంట్లో భోజనం అని చెప్పానా! "అన్నాడు మధు "లేదు డాక్టర్! నేనుండలేను! పెలవ్! వస్తాను!" నమస్కరించి వెళ్ళిపోయింది పార్వతి. ఆమెవర్ణకు వినుబోతూ. చీకట్లో దూరంగా నడచిపోతున్నా ఆమెనుచూచూ ఎంతోసేపు నిలబడి పోయాడు డాక్టర్ మధు

మర్నాడు శాంబోరియమ్‌లో అడుగుపెట్టిన డాక్టర్‌కి, పార్వతి లేని తెల్లటి బెడ్ శూన్యంగా, ఎంతో బాధను కలిగించింది ఆరాత్రి ఎడుకునేముందు మధు తన డైరీలో ఇలా రాసుకున్నాడు—గాలివీచి ఒక పూలతీగ కాలి వాడిపోతుంటే నిలబట్టినిజంగానే పెందాను కాని పూలుపూచేవేళకిగా వాడిపోయింది.

వేషపుప్రశ్న?

"ఎందుకునిలబడిస్తున్నావు?"
అన్నాడతడు.

"నాకళ్ళయానీ ప్రశ్నిస్తున్నావా"
జవాబులాంటి ప్రశ్న వేసింది
జవరాలు.

"బాగు- నీ చుడుకిట్టు తడుస్తోంది"
"అయితే నీకు కనిపించేది కన్నీళ్ళ
కాపన్నమాట."

"నీవెలా అనుకున్నా తప్పులేదు" అంది
జీర కంఠంతో"ంటెగా.

"తన్నంటే నీమేం చెప్పగలవా?"
పేలవంగా నవ్వందామె.

"చిక్కుప్రశ్న వేయకు—
చికాకు వరకు
సుఖంనిడిచి - మంచి అనే
నిప్పుర మెంటు తప్పరింతలేను"
అన్నాడు సర్మగర్భంగా.

"అందుకే కన్నీటితో అగ్నిని
చల్లార్చాలనే
యత్నం మానేస్తూ—
లోతనా

కావలెను

హైదరాబాద్‌లోని ప్రముఖ ఎలక్ట్రికల్ ఆప్లయన్సెస్ మాన్యుఫాక్చరింగ్ సంస్థలో దిగువ తెల్పిన పదవులలో వారీలు లేవు.

(1) సూపరింటెండెంట్: మెకానిక్ షావేలను/ఎలక్ట్రికల్ మోటార్లు అమర్చుటలో 5/8 సంవత్సరాల అనుభవంగల సూపరింటెండెంట్

(2) డ్రాఫ్ట్స్‌మన్: ప్రొడక్ట్ డిజైను పనిని స్వతంత్రంగా నిర్వహించగలిగి 6 సంవత్సరాల కనీస అనుభవం గల మెకానికల్ డ్రాఫ్ట్స్‌మన్.

(3) అప్రెంటీస్: కనీసం 10 సంవత్సరాల అనుభవం గల అప్రెంటీస్ లేదా ఐ.టి.ఐ. శిక్షణ పొందినవారి విషయంలో 6 సంవత్సరాల అనుభవం వుండవలెను. వివరాలతో ఎది రోజులలోపు దరఖాస్తులు బాక్స్ నెం: పి 14, కేరాఫ్ ఆంధ్రభూమికి అందజేయవలెను.

(ఆర్-6940)

southern steel limited.

ప్రకటన నెం. 6/76

క్రింది తెల్పినవారు కావలెను

* టర్నర్లు * గ్రైండర్లు * ఫిట్టర్లు * క్రేన్ ఆపరేటర్లు * స్లింబర్లు

2 సం॥ త్సరాల అనుభవంతో ఆయా ట్రేడులలో ఐ.టి.ఐ. లో కనీస యోగ్యతను కల్గివుండాలి.

సోమవారం నుండి శనివారంలోగా ఉదయం 8-30 మరియు 11 00 గంటల మధ్య స్వయంగా హాజరు కాండి।

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
సదరన్ స్టీల్ లిమిటెడ్.
నోట్లాలి. హైదరాబాద్-500040

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్

(ఇంజనీరింగ్ శాఖ)

సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయము
హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్
టుడి బజార్, హైదరాబాదు

చిట్ టెండరు ప్రకటన

నెం. ఎ/ఎస్ఇ/ఎంసిహెచ్/76-77 తేది 7-5.76

వరుస నెం.	పని పేరు	ధరావతు సొకం డిపాజిట్	పని పూర్తి చేయుటకు గడువు	టెండరు చేయుటకు అర్హత
1	2	3	4	5
1.	మెప్పర్స్ పుజీదారా మినాయ్ మరియు ఇతరుల లీజులో పాత్కా చుట్టూరా రోడ్డు నెం. 12 బంజారా హిల్స్‌లో కాంపౌండ్ వాల్ నిర్మాణము.	రు 1775 00	3 నెలలు	III వ తరగతి మరియు పైగా కంట్రాక్టరు
2	పద్మపంతపురంలో ఆ న్యూట్రల్ రికార్డింగ్ చేయుట. (తిరిగి పిలుపు)	రు 1425.00	2 నెలలు	.డిటా.

1 ఎం.సి.హెచ్.లో రిజిస్టరైన కంట్రాక్టర్ నుండి సీలు చేయబడిన టెండరు సూపరింటెండింగ్ ఇంజనీరు, ఎం.సి.హెచ్. వారిచే 27.5.76వ తేదీ మధ్యాహ్నము 3.00 గంటల వరకు స్వీకరింపబడును. మరియు అని ఆదేరోజున మధ్యాహ్నం 4-00 గంటల వరకు ఎస్. ఇ. లేక వారిచే అమోదింపబడిన ఇతర అధికారిచే తెరువబడును. కావాలనుకొంటే టెండరుదార్ల ప్రతినిధులు హాజరు కావచ్చును.

2 టెండరు స్వీకరించుటకు నిర్ణయింపబడిన తేదీ అసాధారణంగా సెలవుదినమైనచో టెండరు పరుసటిరోజున ముందుగానే నిర్ణయింపబడిన సమయంలో స్వీకరింపబడును. మరియు పైతెల్పిన విధంగా తెరువబడును.

3. ఆన్‌లైన్ టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీరు ఎం.సి.హెచ్.కు వ్రాతపూర్వకముగా దరఖాస్తును పంపి షెల్ ఒకటికి షేల్స్‌బాక్స్‌తో సహా రు. 26-25 చెల్లించిన పూర్తి టెండరు ప్రకటన షెడ్యూళ్ళు, స్పెసిఫికేషను మరియు ప్లానులు సరఫరా చేయబడును. పేర్కొన్నట్టి జరిపు మున్సిపల్ కార్పొరేషన్ ట్రెజరీలో స్పెషల్ ఆఫీసర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు పేరుకు చెల్లించాలి. మరియు నదరు చలానును టెండరు డాక్యుమెంట్లకై పంపే దరఖాస్తులో జతపర్చి పంపాలి. మనియార్డర్లు, చెక్కులు అంగీకరింపబడవు. ధరావతు పైకానికిగాను ఏ షెడ్యూలు వ్యాంకుమండైనా డిమాండు డ్రాఫ్టు అంగీకరింపబడును. టెండరు షెడ్యూళ్ళు సరవరాకు ఒక పర్యాయం చెల్లించిన సొకం వాపసు చేయబడదు. మరియు పేరొకదానికి వరి చేయబడదు

4. టెండర్లను డిపాస్టుమెంటు వారిచే సరఫరా చేయబడిన నిర్ణీత ఫారంలో అందజేయాలి. మరియు సీలుకవరులోపలి పైన "టెండరు" మరియు పైపనికి టెండరు తెరిచే తేదీని పేర్కొనాలి.

5. పై టెండరు డాక్యుమెంట్లకై దరఖాస్తులు సూపరింటెండింగ్ ఇంజనీరు ఎం. సి. హెచ్. కార్యాలయము 15.5.76 తేదీలోగా అందజేయాలి. మరియు ఆ తేదీ తదుపరి స్వీకరింపబడిన టెండర్లు సాధారణంగా పరిశీలింపబడవు. టెండరు డాక్యుమెంట్లు 20.5.76 నుండి 22.5.76 వరకు కార్యాలయము వేళల్లో సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయము ఎం.సి.హెచ్.లో అమ్మకానికి లభించును.

6. ఆన్‌లైన్ టెండర్లు పైపనికి పైతెల్పిన ధరావతు సొకాన్ని టెండరు ప్రకటనలో పేర్కొన్న విధంగా డిపాజిట్ చేయాలి మరియు సదరు చలానను తప్పనిసరిగా టెండరుతో జతపర్చి పంపాలి చెక్కులు లేక రొఖ్కం స్వీకరింపబడదు. ధరావతు సొకం చెల్లింపునకు వడ్డీ తగ్గించి చలాను లేక డ్రాఫ్టు టెండరు కవరుపైన పేర్కొనాలి. పైపమాణం లేకుండా స్వీకరింపబడిన టెండర్లు తిరస్కరింపబడును.

7. పైన్లాలు కే మరియు కేతో ఏకీకరించని టెండర్లు పూర్తిగా తిరస్కరింపబడును.

8. వర్కర్ సెక్యూరిటీ డిపాజిట్ మరియు అడిషనల్ సెక్యూరిటీ డిపాజిట్‌కు గాను గెలుపొందిన టెండరుదార్ల రన్నింగ్ బిల్లుల నుండి 7½% కాంట్రాక్టు సొకం వసూలు చేయబడును.

9. మున్సిపల్ కార్పొరేషన్ హైదరాబాదు వారి సూచన నిబంధనల ప్రకారం ముందుగానే రిజిష్టరు కానట్టి టెండర్లు టెండరు డాక్యుమెంట్లు కొనుముందు రిజిష్టరు చెల్లించి అవసరమైన అనుభవధృవీకరణ పత్రాలతో రిజిస్టరు కావాలి.

10. ఎట్టి కారణం చూపకుండా ఏ టెండరు లేక అన్ని టెండర్లను తిరస్కరించుటకు స్పెషల్ ఆఫీసర్ ఎం.సి.హెచ్.కు హక్కు గలదు.

11. టెండర్లు ఇట్టి పనులను చేయుటలో తమ గత అనుభవాన్ని పేర్కొనాలి.

12. టెండర్లు తమ రేట్లను అక్షరాలలోను మరియు అంకెలలోను పేర్కొనాలి. కాదు ప్రతి దానికి మొత్తం పైకాన్ని పేర్కొనాలి.

సం/- వి. వి. ఆర్. శంకర్,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

ఈవారం గ్రహబలం

16-5-76 నుండి 22-5-76వరకు

ప్రొఫెసర్ మూర్తి ఎం. ఎ., పి. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ 1-9-1118/20 దయానందనగర్, విద్యానగర్, హైదరాబాద్-44.

గ్రహస్థితి
గురు, కేతువులు 21 వరకు శుక్రుడు మేషంలో రవి బుధులు 21 నుండి శుక్రుడు వృషభంలో, కుజ శనులు, కర్కాటకంలో, రాహువు గురులో, చంద్రుడు, ధనస్సు, మకరం కుంభాల్లో

మేషం

(అశ్విని, భరణి కృత్తిక 1 పాదం 15 - నే 14 మధ్య పుట్టినవారికి):

మీ అర్థిక పరిస్థితి ఈ వారంలో మీకు తప్పక సంతృప్తి నీయగల్గుతుంది. మీకు ఇంటిలో నుండి రావలసిన డబ్బు సకాలంలో వసూలవుతుంది. కష్టములు అంతగా హెచ్చుగా లేకపోవడంవల్ల మీ నిలువలు వృద్ధిపొందుతాయి. సాహిత్య కళా రంగాలలో మీ ప్రతిభకు రాజీనామా లభించింది రాజకీయ నాయకులు సమాజంలో తమ పలుకుబడిని పెంచు కొన్నట్లు తోచు అర్థిక వివాదాలలో మీకు పైన ఇబ్బందులు తొలగిపోవడం వల్ల మీ ప్రతిభకు రాజీనామా లభించింది రాజకీయ నాయకులు సమాజంలో తమ పలుకుబడిని పెంచు కొన్నట్లు తోచు అర్థిక వివాదాలలో మీకు పైన ఇబ్బందులు తొలగిపోవడం వల్ల ఆత్రమ తంగా ఉండడం అవసరం పాత నాలు నడిపే వారు ఏ మాత్రం నిర్లక్ష్యం తోటి ఉండరాదు ఆరోగ్యం విషయంలో కూడా శ్రద్ధ అవసరం.

వృషభం

(కృత్తిక 2 3.4. రోహిణి మృగశిర 1.2 మే 15.జూన్ 14 మధ్య పుట్టిన వారికి)

మీ ప్రయత్నాలకు మొదట కొంత ఆటంకం ఎదుర్కొనవలసి వచ్చిన మీరేమీ నిరాశ చెందనవసరంలేదు. మీ వారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలభాగం శుభ కరిని వారాలలో విజయం పలం కానున్నాయి. ఉద్యోగాలలో అభివృద్ధికి మీరు చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇవ్వగలుతాయి. అయితే మీరి వారమంతా నిర్విరామంగా కృషి చేయవలసి యుంటుంది. ఈ వారంలో మీ ఆర్థిక పరిస్థితి సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయ గల్గుతుంది.

మిథునం

(మృగశిర 3.4 ఆర్ద్ర పునర్వసు 1.2.3 జూన్ 15 జూలై 14 మధ్య పుట్టిన వారికి)

మీరీవారంలో మీముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్న వాటిని అది సోమవారాలలోనే సమగించివేయ ప్రయత్నించడం మంచిది. మిగతాదినాలు మీకు అంతగా అనుకూల ఫలితాల నియ్యజాలవు. మీకు ఇతరులనుండి రావలసిన డబ్బు చేతికి అందడానికి కూడా ఆలస్యం కావచ్చు. రాజకీయ నాయకులు తమ ప్రత్యర్థివర్గాల ఎత్తుగడలవల్ల ఆత్రమ తంగా ఉండడం అవసరం ఆర్థిక పరిస్థితి సర్వసాధారణంగా మీకు తృప్తి నీయగలదిగానే ఉంటుంది.

కర్కాటకం

(పునర్వసు 4. పుష్యమి. ఆశ్లేష జూలై 15 - ఆగస్టు 14 మధ్య పుట్టిన వారికి):-

ప్రయత్నకపోయినా దానికి తగిన సత్ఫలితాలు కలుగుతూ, ఉండటంవల్ల మీకేమీ బాధ అనిపించదు. మీ ఆర్థిక పరిస్థితి కూడా మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది. సోమ మంగళ వారాలలో మీ చేతికి డబ్బు అందుతుంది. అయినా అప్పులు చాలా హెచ్చుగా ఉండడంవల్ల మీకేమీ విలువ చేసుకొనలేకపోవచ్చు. మీరీ వారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని అయినా విజయవంతం కాగల్గుతాయి. ఈ విషయంలో ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మీకు తప్పక లభిస్తాయి.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1, ఆగస్టు 15 సెప్టెంబరు 14 మధ్య పుట్టినవారికి):-

ఉద్యోగాలలో అభివృద్ధికై మీరు చేస్తున్న ప్రయత్నాలు చాలాభాగం విజయవంతం కాగల్గుతాయి. ఈ విషయంలో ఉన్నతస్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మీకు తప్పక లభిస్తాయి. రాజకీయ నాయకులు సమాజంలో తమ పలుకుబడిని పెంచుకొనగల్గుతారు. మీ ఆర్థికస్థితి కూడా ఈ వారంలో మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది. (ప్రయాణాలు లాభదాయకంగానే ఉంటాయి. బుధ గురువారాలలో మీకేమైనా శుభవార్త అందవచ్చు.

కన్య

(ఉత్తర 2.3.4 హస్త, చిత్త, 1. 2 సెప్టెంబరు 15 అక్టోబరు 14 మధ్య పుట్టిన వారికి)

మీ అర్థిక పరిస్థితి సర్వసాధారణంగా మీకు సంతృప్తినీయగలదిగానే ఉంటుంది. మీ అవసరాలకు చాలినంతడబ్బు మీచేతికి ఎప్పుడు అందుబాటులో ఉండడం వల్ల మీ కేమీ లోటనిపించదు. అయితే ఖర్చులు చాలా హెచ్చుగానే ఉండడంవల్ల మీరు కొలదిగా అందోళన చెందుతూ ఉండడం జరుగవచ్చు. మీరీ వారమంతా కష్టించి పని చేయవలసి యుంటుంది. ఈ కారణంగా మీ ఆరోగ్యంలో లోపం కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకొనడం అవసరం. శుక్ర, శనివారాలలో మీకేమైనా శుభవార్తలందవచ్చు.

తుల

(చిత్త 3.4. స్వాతి, విశాఖ 1.2.3 అక్టోబరు 15 నవంబరు 14 మధ్య పుట్టిన వారికి)

అది, సోమవారాలు మాత్రమే మీకు అనుకూలమైన వారాలవుతాయి. ఈ సమయంలో మాత్రమే మీరేమాత్రము నిలువచేసుకొనే అవకాశం ఉంటుంది.

వృశ్చికం

(విశాఖ 4. అనూరాధ, జ్యేష్ఠ నవంబరు 15 డిసెంబరు 14 మధ్యపుట్టిన వారికి)

మీరు మీకు సంబంధించిన అన్ని విషయాలలోనూ ఎంతోనిగ్రహంతో వ్యవహరించాల్సి ఉంటుంది. పరిస్థితులు మీకు వ్యతిరేకంగా ఉన్నట్లు కానవచ్చినా మీరేమీ తొందరపాటు ప్రదర్శించడం మంగళ బుధ వారాలలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని అయినా విజయవంతం కాగల్గుతాయి అయితే ప్రస్తుతం మీరు ఎవ్వరి సహాయంపైన ఆధారపడి ప్రయాణం ఉండదు. మీ ఆర్థిక పరిస్థితి సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయ గల్గుతుంది.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 డిసెంబరు 15 జనవరి 13 మధ్యపుట్టిన వారికి):-

ఉద్యోగాలలో అభివృద్ధికి మీరు చేస్తున్న ప్రయత్నాలు అనుకూల ఫలితాల నీయగల్గుతాయి. వృత్తి వ్యాపారాలలో కూడా అభివృద్ధికరమైన మార్పులు వస్తాయి మీ ఆర్థిక పరిస్థితి సర్వసాధారణంగా మీకు సంతృప్తినీయగల్గుతుందనే చెప్పవచ్చు. ఈ వారమంతా మీ చేతికి ఏదోరీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది. కాని ఖర్చులు చాలా హెచ్చుగా ఉండడంవల్ల మీరేమీ మిగుల్చుకొనే అవకాశం ఉండక పోవచ్చు. ప్రయాణాలు కొంత శ్రమకలిగించినా శుభఫలితాలనే ఇవ్వగల్గుతాయి.

మకరం

(ఉత్తరాషాఢ 2.3.4, శ్రవణం, ధనిష్ఠ 1.2, జనవరి 14. ఫిబ్రవరి 14 మధ్య పుట్టిన వారికి):-

మంగళ, బుధవారాలు మాత్రమే మీకు అనుకూలమైన వారాలవుతాయి. మీరేముఖ్యకార్యక్రమాలు తలపెట్టుకున్నవాటిని ఈ సమయంలోనే నిర్వహించ ప్రయత్నించడం మంచిది. మిగతా దినాలు మీకంతగా అనుకూలించక పోవచ్చు. ఆర్థిక పరిస్థితి సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది. ఖర్చులు చాలా హెచ్చుగా ఉండడంవల్ల మీకేమీ మిగుల్చుకొనే అవకాశం ఉండక పోవచ్చు. ప్రయాణాలు కొంత శ్రమకలిగించినా శుభఫలితాలనే ఇవ్వగల్గుతాయి.

కుంభం

(ధనిష్ఠ 3. 4. శతభిషం. పూర్వాభాద్ర 1. 2. 1 ఫిబ్రవరి 15. మార్చి 14 మధ్య పుట్టినవారికి):-

ఈ వారమంతా సాధారణంగా గడచి పోతుందని చెప్పవచ్చు. సాహిత్య కళా రంగాలలో మీ ప్రతిభకు రాణింపు లభిస్తుంది. ఉద్యోగులు తమ పై అధికారుల మెప్పును పొందగల్గుతారు. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధికరమైన మార్పులు జరుగుతాయి. ఆర్థిక పరిస్థితి మీకు సంతృప్తినీయగలదిగానే ఉంటుంది. ఈ వారం లోపల ఏ దిగుల ప్రదేశానికైనా మీరు ప్రయాణాలు చేయవలసి వస్తుంది. ఆర్థిక వివాదాలలో పట్టు సడలకుండా జాగ్రత్త వహించవలసి ఉంటుంది.

మీనం

(పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి మార్చి 16 - ఏప్రిల్ 14 మధ్య పుట్టిన వారికి):-

మీ ఆర్థిక పరిస్థితి ఈవారంలో మీకు సంతృప్తినీయగలదిగానే ఉంటుంది. ఖర్చులు హెచ్చుగా ఉన్నా అంతకుమించి ఆదాయం ఇందిపోందడం వల్ల నిలువలు వృద్ధిచెయగలుతాయి. రాజకీయ నాయకులు సమాజంలో తమపలుకుబడిని పెంచుకొన గల్గుతారు. ఇంతకాలము నిరుద్యోగులుగా ఉన్నవారు ఈ వారంలో తమకు నచ్చిన ఉద్యోగులనో, వృత్తిలనో చేరగలరు అవకాశం ఉంది. ప్రయాణాలు కొంత శ్రమ కలిగించినా లాభదాయకంగానే ఉంటుంది.

ఉపయోగించండి
మనీష్ బ్రాండ్
* పి.వి.సి. ట్రాన్స్‌పరెంట్ బ్యాటింగ్ * పి.వి.సి. స్టీవింగులు * పి.వి.సి. గార్డెన్ హోసెస్ పైప్ * పి.వి.సి. క్రిపి హోసెస్ పైప్ * పి.వి.సి. స్కూల్ హోసెస్ పైప్ * పి.వి.సి. క్యాలియ్యూట్ పైప్ * వాకింగ్ పైప్ * ఆర్క్ డెలివరీ హోసెస్ పైప్ * అగ్రికల్చరల్ కాటన్ హోసెస్ పైప్ * కాన్వాస్ రబ్బరు బెల్టింగ్

సూచికులు:
* బసంత్ హోసెస్ పైప్ * గ్రేస్ * జి. ఐ. పైప్ * స్టీల్ ఫిట్టింగులు * మరియు ఇతర రకాల బోల్టులు నట్లు, స్క్రూలు మొదలైనవి.

మీకు కావలసిన వారికై సంప్రదించండి
మనీష్ సేల్స్ ఏజన్సీస్
5-5-61/3. సారా టవర్స్ మార్కెట్ సికింద్రాబాద్-500003 ఫోను.77643
సికింద్రాబాదు మరియు హైదరాబాదులో స్టాకిస్టులు

మెసర్స్ ఇండియన్ వాటర్ వర్క్స్ కార్పొరేషన్,
1230, జనరల్ బజార్
సికింద్రాబాదు-500003

మెసర్స్ ఎస్.వి.ఎంటర్ ప్రైసెస్
15-3-36 గౌలిగూడా చౌరస్తా, హైదరాబాదు
ఫోను: 43687

మెసర్స్ ఇండస్ట్రియల్ సేల్స్ కార్పొరేషన్
5-1-315, కాలిస్ట్రీట్, రాజీగంజ్ మొదటి అంతస్థు, సికింద్రాబాదు

మెసర్స్ కృష్ణయ్య అండ్ కం.,
15-3-699, సిద్ధంబరీ బజార్ హైదరాబాదు
ఫోను: 41861

మెసర్స్ భారత్ ట్రేడర్స్
4-3-75/3. కాలిస్ట్రీట్. రాజీగంజ్
సికింద్రాబాదు ఫోను.72094 పి. పి.

మెసర్స్ గ్రేట్ వాటర్ వర్క్స్ అండ్ టూల్స్ కార్పొరేషన్
3-6-493/6.7 నారాయణగూడ.
హైదరాబాదు ఫోను: 63339

అన్నయ్య అంటాడు- సాతే మాల్ట్స్ చాలా రుచిగలవి అని
వాటిలో మాల్ట్ ఉందిగనుక!

చలిగా వాడే పదార్థాన మాల్ట్స్ కన్నా ఇట్టి శక్తి లేదు. ఎన్ని తిన్నా కంటా మరీ మరీ తినాలని పిస్తాయి. వాటిలో మాల్ట్ వలన.

కానుక అన్నయ్యకి ఆకర్షణీయమైన పాకెట్ లేక బంగి కొనుక్కు విడిగా దొరుకుతాయి!

జ్ఞాపకం ఉంచుకో మాల్ట్ బిస్కట్లు మాత్రమే కొనాలని కోరుకుంటున్నాను.



మన్యుఫాక్చరర్లు:
ఎం. ఆర్. సాతే అండ్ కో
కాంబాగ్ రోడ్, హైదరాబాద్-ఆం. ప్ర. టెలి: 43132-గ్రామ్స్:- FAVOURITE



రోడ్ పరీక్షలవల్ల ఋజువు అయినది—అధిక మైలేజి నిచ్చేది ట్రక్ టైరది. డన్‌లప్ ఫ్లాస్ బార్ ప్రతి రోడ్ పరిస్థితులందూ మరియు వాతావరణంలోనైనాసరే—అంటే ఎత్తైన కొండదారులు మీద గతుకు గతుకుల రోడ్డన్నుల, బొబ్బలెక్కే వేసవి వేడియందు మరియు వానాకాలపు జాడుడు రోడ్ స్థితులందు పరీక్షలకు తట్టుకొన్నది. ఆ ఫ్లాస్ బార్ రోడ్ పరీక్షలవల్ల ఋజువైన అధిక మైలేజి నిచ్చేది ఈ నాటి నైలాన్ ట్రక్ టైరే.

అధిక మైన భారములకై అదనపు అంతరపంక్తి నైలాన్ కేసింగ్. డన్‌లప్ ఫ్లాస్ బార్ లోపలనుంచి బలిష్ఠమైనది. దాని అదనపు అంతరపంక్తి కల నైలాన్ కేసింగ్ అతి గట్టి పునాది నిచ్చి అధిక భారములను మోస్తూ చాలా చాలా కిలోమీటర్లు పోవునట్లు చేస్తుంది

మన క్రొత్త ఇండెక్స్ చార్టుతో
ఒక క్రొత్త ఇండెక్స్ చార్టుతో [illegible] మరియు దేశ్యతీనతల వాటి నుండి వారివెడి అర్థమైన [illegible]
ఆ అతి జాగ్రత్తయిన కైలో
ఉన్నత రక్షిత విధిలోనూ ఆ ఫ్లాస్ బార్ ప్రతి దానికీ చాలా [illegible] కిలోమీటర్లు నిచ్చును.

డన్‌లప్ ఫ్లాస్ బార్
మంచివాటినే కొనండి, డన్‌లప్ టైర్లను కొనండి

శ్రేష్ఠతకు చిహ్నం
వి-ఫ్రంట్ బ్రీఫ్

చెమట పీల్చే బట్ట, అందులు దృఢంగా నుంటాయి. రాయి కొనపు పేడనుండి కాపాడు తుంది. చాలా కాలం పనిచేసే నడుమును అంది పెట్టుకొనియుండు ఎలాస్టిక్ నట్టీ. అదే వి-ఫ్రంట్ బ్రీఫ్

భారతదేశంలో అత్యధికంగా అమ్ముడగుచున్న బ్రాండ్.

JAISONS-672

అండ్రూ ఫ్రేజర్ కు హోల్‌సేల్ డిస్ట్రిబ్యూటర్లు.
మహావీర్ ఏజన్సీస్
4-1-308 తిలక్ రోడ్
హైదరాబాద్-500001

ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ 'మాన్య-వడపుర'లో ఒక దృశ్యం. ముందు భాగంలో నరసింహరాజుకి శ్రీదేవి దూరంగా మాధవి నర్సునారాయణ ఉన్నారు.

స్వర్గం నరకం రజతోత్సవం

తలనచిత్రాల నమోజిష్టాయిగనుపేరులో ఉండవలసినంత ఉన్నతంగా లేనిది సంగీత నాటక అకాడెమీ అధ్యక్షుడు కె. వి. గోపాలస్వామి శుక్రవారం సాయంత్రం స్వర్గం నరకం చిత్ర రజతోత్సవ వేడుకలో ఆధ్యక్షోపన్యాసంచేస్తూ అన్నారు. తలనచిత్రాలు విడుదలయిన వెంటనే పత్రికలలో విమర్శకులు రాసిన కథనాలు కొంగ్రొత్త కథనాలు ప్రచార ప్రకటనల కోసం నిర్మాతపైన ఒత్తిడి పెడుతూ నిర్మాణమూలధనం సమకూర్చిన ప్రాయోజకోపాదానికి అడ్డంగా ఉంటే ఉండవచ్చునని ఆయన అన్నారు.

తలనచిత్ర పరిశ్రమలో తమకు ఉన్న సంబంధాన్ని గురించి పరోక్షంగా ప్రస్తావిస్తూ డబ్బులర్జించడమే నిర్మాత ప్రధానోద్యోగంగా మారేసరికి కళాత్మక స్థానం లేకుండా పోయిందని అన్నారు. అయితే ఇప్పుడిప్పుడే యథార్థంవాదు వహజమైన, సమస్యాత్మకమైన చిత్రాలను నిర్మించడానికి ముందుకురావడం హర్షించదగిన విషయమని అన్నారు.

చేనేతశాఖ మంత్రి కె. వి. కేశవులు చిత్ర నిర్మాణ వ్యవహర్త డిడ్డి శ్రీహరిరావు, దర్శకుడు దాసరి నారాయణరావు నటులు ఈశ్వరరావు, మోహన్‌బాబు, గోపాలరావు నటీమణులు సీతాలత, విజయలక్ష్మి, జ్యోతుల, పాటల రచయిత సి. నారాయణరెడ్డి, ఛాయా గ్రహీతలు కన్నప్ప, మణి, తరిలేని సాంకేతిక నిపుణులకు చిత్రాన్ని ప్రాసెస్‌చేసిన సారథి స్టూడియోకు పంపిణీ దారులు శ్రీ తారకరామా ఫిల్మ్స్ వజ్రోత్సవ చిహ్నాలు అందజేశారు. ఈచిత్రాన్ని మొదటనూరు రోజులు విజయవంతంగా ప్రదర్శించిన "స్వర్గం"థియేటర్ నిర్వహించికి నెల రోజుల లోపలనే వందరోజులు థియేటర్ మేనేజర్ అయ్యంగార్‌కు సొమ్ము అందజేశారు.

తమ ప్రసంగంలో కేశవులు ఈ చిత్రం ప్రతి వ్యక్తికీ ఎంతో కొంత ప్రయోజనం చేకూరుస్తుందని అన్నారు. మూడు కుటుంబాలను తీసుకుని, సహజ పద్ధతిలో ఈ చిత్రాన్ని మలచిన దర్శకుడు దాసరిని ఆయన అభినందించారు. తక్కువ ఖర్చుచిత్రాలు నిర్మించవలసిన అవశ్యకతను నొక్కి చెప్పారు.

రచయిత పోతుకూచి నాంజకరావు రచయిత్రి శ్రీమతి లక్ష్మీరమణకూడా మాట్లాడారు. సి. నారాయణరెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం దాసరి చిత్రాలు 6 పిడదల కాగా అన్నీ విజయవంతమై రెండు రజతోత్సవాలుకూడా చేసుకోవడం విశేషమని అన్నారు.

దాసరి నారాయణరావు ప్రసంగిస్తూ ఒక చిత్రం బాగుంటే దానికి సంబంధించిన వారిలో పెద్ద పేరుగలవాడిని ప్రసంగించడం సంప్రదాయమని ఇందులో పెద్ద హీరోలు. హీరోయిను లేదుగనుక ప్రతిభ అంతా తనదంటున్నారని. నిజానికి ఈ ఖ్యాతి అంతా చిత్ర నిర్మాతలకు దక్కాలని ఆయన అన్నారు. ఇటువంటి సినిమా తీయడానికి ముందుకు రావడం సామాన్యమైన విషయం కాదన్నారు. అంతా కొత్త హీరోలతో సినిమాతీయడానికి తనకు స్ఫూర్తి నిచ్చిన కీ. శే. పుడులు అదుర్తి సుబ్బారావుకు దానికి జోహారు అర్పించారు.

శ్రీ తారకరామా ఫిలిమ్స్ అధినేత కేశవరావు యూనిట్ సభ్యులందరికీ పుష్పమాలలు సమర్పించారు. మేనేజర్ వెంకటరావు ఈ చిత్రం విజయానికి తోడ్పడిన వారికందరికీ ధన్యవాదాలర్పించారు.

* * *

"తూర్పు పడమర" 27 రోజులలో పూర్తి

"అపూర్వ రాగంగిణా" వారంగా ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ వారు "తూర్పు పడమర" అనే పేరుతో దాసరి నారాయణరావు దర్శకత్వంలో నగరంలో స్టూడియో ప్రవేశంలేకుండా 27రోజులలో షూటింగ్ పూర్తి చేశారు. ఈ చిత్రంలో సత్యనారాయణ, శ్రీదేవి, నరసింహరాజు మాధవి, మోహన్‌బాబు, తదితరులు నటించారు.

చిత్రం షూటింగ్ పూర్తయిన సందర్భంగా ఆర్. వి. రమణమూర్తి రవీంద్ర భారతిలో యూనిట్ వారిని అభినందించారు. దానికి అధ్యాహార విందు ఏర్పాటుచేశారు.

ఈ చిత్రం శ్రీ తారకరామా ద్వారా త్వరలో విడుదలవుతుంది.

అన్నపూర్ణ ద్వారా విడుదల కానున్న జగపతి ఫిల్మ్స్ వారి దశావతారములు చిత్రంలో వరలక్ష్మి

రామకృష్ణా స్టూడియోలో రెండు చిత్రాలనిర్మాణానికి సన్నాహం

నగరంలో ఎన్.టి. రామారావు నిర్మించిన రామకృష్ణా సినీ స్టూడియో ప్రారంభోత్సవం జరుగుతుంది. అదే రోజున "దాన వీర శూర కర్ణ" ముహూర్తం జరుగుతుంది. జూన్ 9 నాడు 'చాణక్య చంద్రగుప్త' ముహూర్తం జరుగుతుంది. రెండు చిత్రాల నిర్మాణం ఒకేసారి సాగుతుంది.

మానేస్టూడియో విస్తరణ పథకం

